

# విభారే

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY




PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి గురువారం 27-10-2022 సంపుటి : 04 సంచిక : 60 పేజీలు : 4 వెల : రూ 3-00

# కాంగ్రెస్ కొత్త సారథిగా ఖర్గే..

## అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన సోనియా..






న్యూఢిల్లీ: కాంగ్రెస్ నూతన అధ్యక్షుడిగా ఆ పార్టీ సీనియర్ నేత మల్లికార్జున్ ఖర్గే ప్రమాణస్వీకారం చేశారు. ఢిల్లీలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, కేసీ వేణుగోపాల్ సహా ఇతర నాయకులు హాజరయ్యారు. కొత్తగా బాధ్యతలు చేపట్టిన ఖర్గేకు.. సోనియా, రాహుల్ పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సోనియా కాంగ్రెస్ సారథ్య బాధ్యతలను ఖర్గేకు అప్పగించారు. అనంతరం మాట్లాడుతూ ఖర్గే ఎంతో అనుభవం ఉన్న నాయకుడని కొనియాడారు సోనియా. ఆయన సారథ్యంలో కాంగ్రెస్ మరింత ముందుకెళ్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఖర్గే తన మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. పార్టీ ముందు ఎన్నో సవాళ?లు ఉన్నాయని, వాటిని అధిగమిస్తారని పేర్కొన్నారు. ఖర్గే మాట్లాడుతూ.. కాంగ్రెస్ సిద్ధాంతాలను ముందుకు తీసుకెళ్లడవే తన లక్ష?యమన్నారు. పార్టీలోని అందరి సహకారం తనకు చాలా అవసరమని పేర్కొన్నారు. తనపై నమ్మకం ఉంచి అధ్యక్షుడిగా ఎన్నుకున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. సోనియా గాంధీ ఏనాడు పదవులు ఆశించలేదని కొనియాడారు. ఆమె నేతృత్వంలో కాంగ్రెస్ రెండుసార్లు అధికారంలోకి వచ్చిందని గుర్తు చేశారు. రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రకు విశేష స్పందన లభిస్తోందని ఖర్గే చెప్పారు. అలాగే అధికార బీజేపీపై విమర్శలు గిప్పించారు ఖర్గే. కమలం పార్టీ దేశంలో ప్రజాస్వామ్యాన్ని అవహాస్యం చేస్తోందని మండిపడ్డారు. ఇటీవల జరిగిన కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికల్లో శశిథరూర్‌పై ఖర్గే ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. దాదాపు 25 ఏళ్ల తర్వాత హస్తం పార్టీ పగ్గాలు చేపట్టిన గాంధీ కుటుంబేతర నేతగా ఆయన అరుదైన ఘనత సాధించారు. జగ్‌జీవన్ రామ్ తర్వాత ఆ పదవి చేపట్టిన రెండో దళిత నేతగా నిలిచారు.

# టిడ్కో ఇళ్ల నిర్వహణ బాగుండాలి

## గృహనిర్మాణ సమీక్షలో సీఎం జగన్





గుంటూరు: ఆంధ్రప్రదేశ్‌లో గృహనిర్మాణంపై సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, బుధవారం తాడేపల్లిలోని తన క్యాంప్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా గృహనిర్మాణంలో పురోగతిని వివరించిన అధికారులు.. వర్షాలు తగ్గినందున వేగంగా పనులు ముందుకు సాగుతాయని ఆయనకు తెలియజేశారు. ఈ ఒక్క 2022-23 ఆర్థిక సంవత్సరంలో గృహనిర్మాణం కోసం రూ.5,005 కోట్లు ఖర్చు చేశామన్న అధికారులు.. విశాఖలో మంజూరుచేసిన ఇళ్ల నిర్మాణాలపైనా ప్రత్యేక దృష్టిపెడుతున్నట్లు వివరించారు. ఇక టిడ్కో ఇళ్లు నిర్వహణ బాగుండాలన్న సీఎం వైఎస్ జగన్.. వాటిని పట్టించుకోకపోతే మళ్లీ మురికి వాడలుగా మారే ప్రమాదం ఉంటుందని అధికారులకు హెచ్చరించారు. ఏ రకంగా ఆ ఇళ్లను నిర్వహించుకోవాలన్న దానిపై అసోసియేషన్లకు బాసటగా నిలవాలని అధికారులను సీఎం జగన్ ఆదేశించారు. కాలనీల్లో మౌలిక సదుపాయాలు, విద్యుద్దీకరణ పనులు కూడా సమాంతరంగా కొనసాగుతున్నాయని సీఎం జగన్‌కు అధికారులు వివరించారు. టిడ్కో ఇళ్లలో.. ఇప్పటికే 40,576 ఇళ్లు లబ్ధిదారులకు అప్పగించినట్లు అధికారులు తెలిపారు. డిసెంబర్ కల్లా 1,10,672 ఇళ్లు లబ్ధిదారులకు అప్పగిస్తామని, వచ్చే ఏడాది మార్చికల్లా మరో 1,10,968 ఇళ్లు అప్పగిస్తామని, ఫేజ్-1కు సంబంధించి దాదాపుగా రిజిస్ట్రేషన్ల ప్రక్రియ ముగిసిందని సీఎం జగన్ వద్ద అధికారులు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు టిడ్కో ఇళ్ల నిర్వహణపై ప్రత్యేక చర్యలు తీసుకున్నామన్న అధికారులు.. వేయి ఇళ్లకు పైగా ఉన్న చోట్ల రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇళ్ల నిర్వహణపై వారికి అవగాహన, మార్గదర్శకాలు సూచిస్తున్నామని, శుభ్రతతో పాటు శానిటేషన్, విద్యుత్ దీపాల నిర్వహణ, వీధి లైట్లు, మురుగునీటి శుద్ధి ప్లాంట్ల నిర్వహణ తదితర అంశాలపై అసోసియేషన్లకు అవగాహన కల్పిస్తున్నామని అధికారులు చెప్పారు. ఈ సమీక్షా సమావేశంలో గృహనిర్మాణశాఖ మంత్రి జోగి రమేష్, పురపాలక పట్టణాభివృద్ధిశాఖమంత్రి ఆదిమూలపు సురేష్, ఏపీఎస్‌హెచ్‌సీఎల్ ఛైర్మన్ దవులూరి దొరబాబు, ఏపీ టిడ్కో ఛైర్మన్ జమ్మాన ప్రసన్నకుమార్, పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ స్పెషల్ సీఎస్ వై శ్రీలక్ష్మి, ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ చీఫ్ కమిషనర్ జి సాయి ప్రసాద్, గృహనిర్మాణశాఖ స్పెషల్ సీఎస్ అజయ్ జైన్, ఆర్థికశాఖ కార్యదర్శి కె వి వి సత్యనారాయణ, సీసీఎల్‌ఏ సెక్రటరీ ఏ.ఎండీ. ఇంతియాజ్, గృహనిర్మాణశాఖ ప్రత్యేక కార్యదర్శి రాహుల్ పాండే, ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ ఎండీ డాక్టర్ లక్ష్మీషా, టిడ్కో ఎండీ సీహెచ్ శ్రీధర్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# 'ఉద్దానం సమస్య ఇప్పటిది కాదు.. చంద్రబాబు కోసమే ఈనాడు'




అమరావతి: ఉద్దానం సమస్య ఇప్పటిది కాదని, గత ప్రభుత్వం ఉద్దానాన్ని ఏనాడూ పట్టించుకోలేదన్నారు ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని. ఉద్దానం సమస్యపై ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై బుధవారం సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. ఉద్దానంలో పరిస్థితిపై ఈనాడు దుష్ప్రచారం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు మంత్రి రజిని. 'ఉద్దానం బాధితుల కోసం చంద్రబాబు ఏరోజూ ఆలోచించలేదన్నారు. సీఎం వైఎస్ జగన్ సమస్యపై ప్రత్యేక దృష్టి పెట్టారు. చంద్రబాబు ప్రయోజనాల కోసమే ఈనాడు పని చేస్తోంది. చంద్రబాబును రామోజీరావు ఏరోజూ ఎందుకు ప్రశ్నించలేదు? సీఎం వైఎస్ జగన్‌పై దుష్ప్రచారం చేయడమే ఎల్లోమీడియా పని.. ఉద్దానం బాధితుల కోసం చంద్రబాబు ఏరోజూ ఆలోచించలేదు. ప్రత్యేక దృష్టి పెట్టి బాధితులకు అండగా నిలిచింది సీఎం జగనే. ఉద్దానం బాధితులకు రూ.10వేలు పెన్షన్ అందిస్తున్నాం. బాధితులకు రెగ్యులర్‌గా డయాలసిస్ చేస్తున్నాం. కిడ్నీ బాధితులకు మెరుగైన వైద్యం అందించేందుకే హాస్పిటల్ నిర్మాణం.' అని వెల్లడించారు ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని.

# వైఎస్సార్‌సీపీ బీసీ ఆత్మీయ సమ్మేళనం: సీఎం జగన్ హయాంలో సామాజిక న్యాయం




తాడేపల్లి: వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో తాడేపల్లిలో బీసీ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యకర్మంలో బీసీ మంత్రులు బొత్స సత్యనారాయణ, సీదిరి అప్పలరాజు, జోగి రమేష్, కారుమూరి నాగేశ్వరరావు, గుమ్మనూరు జయరాం, వేణుగోపాలకృష్ణ, ఎంపీలు గోరంట్ల మాధవ్, మోపిదేవి వెంకటరమణ, ఆర్.కృష్ణయ్య, ఎమ్మెల్సీలు వరుదు కళ్యాణి, పోతుల సునీత, అన్ని కార్పోరేషన్ల ఛైర్మన్లు, డైరెక్టర్లు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ విజయసాయిరెడ్డి మాట్లాడుతూ, బీసీ రిజర్వేషన్ బిల్లును రాజ్యసభలో పెట్టామన్నారు. జనాభా లెక్కల్లో బీసీల గణన చేయాలని డిమాండ్ చేశామన్నారు. బీసీలకు సమన్యాయం జరగాలన్నదే సీఎం జగన్ ఉద్దేశమని విజయసాయిరెడ్డి అన్నారు. స్పీకర్ తమ్మినేని సీతారాం మాట్లాడుతూ, బీసీలను అక్కున చేర్చుకున్న నేత సీఎం జగన్ అని, అనేక సంక్షేమ పథకాలను ఆయన తెచ్చారని అన్నారు. డెహ్రాడూన్ ఛత్తీస్‌గఢ్, గుజరాత్‌లలో జరిగిన స్పీకర్ల మీటింగ్‌లోనూ సీఎం జగన్ గురించే చర్చ జరిగిందని స్పీకర్ గుర్తు చేశారు. బీసీల కోసం అన్ని పథకాలను ఎలా అమలు చేస్తున్నారని మిగతా రాష్ట్రాల వారు తనను అడిగారని తెలిపారు. దేశంలోనే ఒక ట్రెండ్‌ను సీఎం జగన్ సెట్ చేశారు. అలాంటి వ్యక్తికి మనం ఎప్పుడూ అండగా ఉండాలి. ఆయన వలనే మన పిల్లల భవిష్యత్తు తరాలు బాగుంటాయి. జగన్‌కి వ్యతిరేకంగా ఎవరు ఎన్ని పొత్తులు పెట్టుకున్నా.. బీసీలంతా జగన్‌తోనే పొత్తు పెట్టుకున్నారు" అని స్పీకర్ అన్నారు. బీసీల జీవితాల్లో వెలుగులు తెచ్చేలాంటి పథకాలను సీఎం జగన్ తెచ్చారని ఎంపీ, బీసీల సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య అన్నారు. దేశంలో బీసీ ముఖ్యమంత్రులు సైతం బీసీల కోసం ఇన్ని పనులు చేయలేదు. 56 కార్పోరేషన్లు తెచ్చి అందరికీ గుర్తింపు ఇచ్చారు. జగన్.. బీసీల కోసం చేస్తున్న కార్యక్రమాలు ఇప్పుడు దేశ వ్యాప్తంగా చర్చ జరుగుతోందన్నారు. జగన్ వలనే దేశ వ్యాప్తంగా బీసీలకు న్యాయం జరుగుతుంది. జగన్ మాత్రమే బీసీల బిల్లు పెట్టించారు. బీసీల మీద జగన్‌కి ఉన్న నిజమైన చిత్తశుద్ధికి నిదర్శనమని కృష్ణయ్య అన్నారు. చంద్రబాబుకి కుల అహంకారం ఉందని, కానీ, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎం అయ్యాకే సామాజిక న్యాయం జరుగుతోందని మంత్రి సీదిరి అప్పలరాజు పేర్కొన్నారు. చంద్రబాబు కుల అహంకారంతో మాట్లాడతాడు. బీసీలు న్యాయమూర్తులుగా పనికిరారని లెటర్ రాశాడు. మత్స్య కారులను తోకలు కత్తిరిస్తానన్నాడు. ఎస్సీల కుటుంబంలో పుట్టాలని ఎవరైనా కోరుకుంటారా అన్నాడు. ఇలా ప్రతి విషయంలోనూ కుల అహంకారంతో మాట్లాడతాడు. పరిశ్రమలు వస్తుంటే ఆపాలని చూశారు. బీసీల హాస్టళ్లు చంద్రబాబు హయాంలో ఎలా వున్నాయో చూశాం. మన పిల్లల భవిష్యత్తు గురించి ఏనాడూ ఆలోచించని వ్యక్తి చంద్రబాబు. కానీ జగన్ సీఎం అయ్యాకే సామాజిక న్యాయం జరుగుతోంది. కాబట్టి, జగన్ కి అండగా నిలవాల్సిన అవసరం ఉంది అని సీదిరి అప్పలరాజు పేర్కొన్నారు. సంక్షేమ పథకాలనేవి అధికంగా బీసీలకు ఉపయోగ పడుతున్నాయి. కానీ ఆ పథకాలను ఆపేయమని చంద్రబాబు అంటున్నారు. అలాంటి వ్యక్తి నైజాన్ని మనం ప్రజల దృష్టి కి తీసుకెళ్లాలి అని మంత్రి ఉషశ్రీ చరణ్ పేర్కొన్నారు. అనంతపురం జిల్లా బీసీల జిల్లా. ఇప్పుడు ఆ బీసీలంతా జగన్ వెంటే నడుస్తున్నారు. గతంలో ఎప్పుడూ, ఎవరూ చేయనన్ని సంక్షేమ పథకాలను జగన్ ఇచ్చారు. అన్ని కులాలకు పెద్దన్నగా జగన్ నిలిచారు. బీసీలకు చేయాల్సిందంతా చేశారు.

# చంద్రబాబు సృష్టించిన మాయా లోకమే భ్రమరావతి: కొడాలి నాని

గుడివాడ: కృష్ణా జిల్లాలోని గుడివాడ 17వ వార్డులో 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమంలో పాల్గొన్నారు మాజీ మంత్రి కొడాలి నాని. అధికార యంత్రాంగంతో కలిసి ఇంటింటికి తిరుగుతూ ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అమరావతి పేరుతో చేస్తున్న పాదయాత్ర, చంద్రబాబులపై విమర్శలు గుప్పించారు. ఆస్తుల కోసమే అమరావతి రైతుల ఆరాటం.. ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రజలది ఆకలి పోరాటమని పేర్కొన్నారు.'తమ ఆస్తులు మాత్రమే పెరగాలని అమరావతి రైతులు, పెట్టుబడిదారులు ఆరాటపడుతున్నారు. చంద్రబాబు సృష్టించిన మాయా లోకమే భ్రమరావతి. రాష్ట్రంలో అందరూ బాగుండాలని జగన్ కోరుకుంటున్నారు. అందరూ బాగుండాలని 95 శాతం మంది ప్రజలు కోరుకుంటున్నారు. మేము మాత్రం బాగుండాలని అమరావతి రైతులు విచిత్రంగా మాట్లాడుతున్నారు. రాష్ట్రం ముక్కలు కాకుండా చూడాల్సిన బాధ్యత అందరిది. ఆరు నూరైనా మూడు రాజధానులను కొనసాగిస్తాం.' అని స్పష్టం చేశారు మాజీ మంత్రి కొడాలి నాని.

# వైఎస్సార్‌సీపీ బీసీ ఆత్మీయ సమ్మేళనం: బీసీలంతా ఐక్యంగా ఉంటేనే పనులు సాధించొచ్చు

గుంటూరు: బీసీ సామాజిక వర్గాన్ని గత ప్రభుత్వం పట్టించుకోలేదని, బీసీలను ఆర్థికంగా, సామాజికంగా పైకి తేవాల్సిన అవసరం ఉందని వైఎస్సార్ సీపీ ఎంపీ విజయసాయిరెడ్డి అభిప్రాయపడ్డారు. తాడేపల్లిలో బుధవారం జరిగిన వైఎస్సార్‌సీపీ బీసీ ఆత్మీయ సమ్మేళనానికి హాజరై ఆయన ప్రసంగించారు. 139 కులాలతో బీసీలు ఉన్నారు. అందరూ ఏకతాటి మీద నిలబడాలి. కొన్ని కులాలు విడిపోయి ఇతర కులాల్లో చేర్చాలనే డిమాండ్ చేయటం వలన ప్రయోజనం ఉండదు. ఐకమత్యంతో ఉంటేనే ఏవైనా పనులు సాధించవచ్చు. చట్టసభల్లో కూడా 50% మహిళకు అవకాశం కల్పించేలా బిల్లు తేవాలి అని విజయసాయిరెడ్డి మాట్లాడారు. బీసీల సంక్షేమానికి సీఎం జగన్ కృషి చేస్తున్నారని, కార్పొరేషన్ పదవుల్లో బీసీలకే అత్యధిక ప్రాధాన్యత ఇచ్చిన విషయాన్ని ఈ సందర్భంగా ఎంపీ విజయసాయిరెడ్డి గుర్తు చేశారు.



# ఏపీ బీజేపీ అధ్యక్షుడు సోము వీర్రాజుకు చేదు అనుభవం

అనంతపురం జిల్లా: అనంతపురంలో ఏపీ బీజేపీ అధ్యక్షుడు సోము వీర్రాజుకు చేదు అనుభవం ఎదురైంది. మూడు రాజధానులకు మద్దతు ఇవ్వాలని అభివృద్ధి వికేంద్రీకరణ సాధన సమితి నాన్ పొలిటికల్ జేఏసీ ప్రతినిధులు సోము వీర్రాజును కోరారు. వికేంద్రీకరణకు అనుకూలం అంటూనే అమరావతి ఫేక్ యాత్రకు ఎందుకు బీజేపీ మద్దతు తెలుపుతోందని వారు నిలదీశారు. సోము వీర్రాజు సూటిగా స్పందించకపోవడంతో వికేంద్రీకరణ సాధన సమితి జేఏసీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోము వీర్రాజుతో వాగ్వాదానికి దిగారు.



# సంపాదకీయం

గురువారం 27-10-2022

## సౌత్ నుంచి తొలి జాతీయ పార్టీ

నిజానికి దక్షిణ భారతదేశం నుంచి గత 75 ఏళ్లలో జాతీయ పార్టీ అంటూ లేదు. దేశాన్ని శాసిస్తున్న రెండు జాతీయ పార్టీలు ఉత్తరాదివే. దక్షిణా పథం నుంచి ఒక్క జాతీయ పార్టీ కూడా లేకపోవడంతో ఉత్తరాదివారితో పోల్చినపుడు మన నాయకులకు విలువ తక్కువే. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి ఒక్కరు మాత్రమే కేంద్ర మంత్రిగా ఉన్నారంటే మనకున్న గౌరవం ఏమిటో తెలుసుకోవచ్చు. ప్రాంతీయ పార్టీని స్థాపించినంత మాత్రాన దానితోనే రాజకీయ జీవితం మొత్తాన్ని గడిపేయాలని నిబంధన లేదు. తెలంగాణ రాష్ట్ర సమితి అధినేత కెసిఆర్ బిజెపికి, కాంగ్రెస్ పార్టీకి ప్రత్యామ్నాయంగా మరొక జాతీయ పార్టీని ఏర్పాటు చెయ్యాలని సంకల్పించి గత ఏడాదిగా వివిధ రాష్ట్రాల్లో పర్యటిస్తూ అక్కడి ప్రముఖ నాయకులను కలుస్తున్నారు. నితీష్ కుమార్, స్టాలిన్, మమతా బెనర్జీ, తేజస్వి యాదవ్, అఖిలేష్ యాదవ్, శరద్ పవార్, దేవెగౌడ, కుమార స్వామి, హేమంత్ సొరేన్, పినరాయి విజయన్ లాంటి అగ్రనేతలను కలిసిన కెసిఆర్ జాతీయ పార్టీ ఏర్పాటు పట్ల సంపూర్ణ అవగాహనకు వచ్చారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ముప్ఫయి సంవత్సరాలు అవిశ్రాంతంగా దేశాన్ని పరిపాలించింది. దేశాన్ని ఎంతగానో అభివృద్ధి చేసినప్పటికీ ఇందిరా గాంధీ నియంతృత్వ వైఖరితో ఏకపక్షంగా విధించిన అత్యవసర పరిస్థితితో దేశం మొత్తం విలవిలలాడిపోయింది. ప్రతిపక్ష నాయకులందరూ జైళ్లలో బంధించబడ్డారు. రాజ్యాంగం ప్రసాదించిన హక్కులను తొక్కిపెట్టారు. స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను చెరపట్టారు. అలాంటి పరిస్థితుల్లో ఇందిరా గాంధీని ఎదిరించి ప్రజాస్వామ్యానికి ఊపిరులు పోయగల మహనీయుడి కోసం దేశం మొత్తం చకోరపక్షిలా ఎదురు చూసింది. ఆ సమయంలో లోక్ నాయక్ జయప్రకాశ్ దేశరాజకీయాల పాలిటి దివిటీగా ప్రభవించారు. ప్రతిపక్షాలన్నింటినీ ఏకతాటి మీద నిలిపి జనతా పార్టీ అనే పేరుతో పోటీ చేయించి కాంగ్రెస్ పాలనకు చరమగీతాన్ని పాడారు. ఆ తరువాత జనతాపార్టీ ప్రయోగం విఫలమై, కాంగ్రెస్ పార్టీ మళ్ళీ అధికారంలోకి వచ్చింది. ఎమర్జెన్సీ విధించప్పటికీ దేశంలో పేట్రేగిపోయిన ఉగ్రవాదం, ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాలను కూలద్రోయడం లాంటి అప్రజాస్వామిక చర్యలకు పాల్పడ్డది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ను ముప్ఫయి సంవత్సరాలు అప్రతిహతంగా పరిపాలించింది. 1980 ఎన్నికల తరువాత మళ్ళీ అధికారంలోకి వచ్చిన ఇందిరాగాంధీ నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్టిఆర్ ప్రభుత్వాన్ని కూలద్రోయడం పట్ల దేశం మొత్తం ఆగ్రహావేశాలు వ్యక్తం చేసింది. దాంతో ఇందిరా గాంధీ మీద పగబట్టిన ఎన్టిఆర్ తోక తొక్కిన త్రాచులా మారి ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం రాష్ట్ర వ్యాప్తంగా పోరాటం చేసి ఇందిరా గాంధీ మెడలు వంచి మళ్ళీ తన ప్రభుత్వాన్ని ఏర్పరచేట్లు చేయగలిగారు. ఆ తరువాత అసెంబ్లీని రద్దు చేసి మళ్ళీ అఖండమైన మెజార్టీతో గెలిచారు. అంతటితో ఆగకుండా దేశం మొత్తం పర్యటించి ఆనాటి మహా నాయకులు వాజపేయి, అద్వానీ, ఫెర్నాండేజ్, ఫరూక్ అబ్దుల్లా, దేవెగౌడ, ఎంజీయార్, రామకృష్ణ హెగ్డే, విపి సింగ్, చరణ్ సింగ్, చంద్రశేఖర్, లాంటి రెండు డజన్ల మంది నాయకులతో నేషనల్ ఫ్రంట్‌ను ఏర్పాటు చేసి 1989 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అధికారం నుంచి దించగలిగారు ఎంతటి గొప్ప పాలకులైనా, నిరంకుశులైనా, ప్రజాస్వామ్యం లో ఓటమికి అతీతులు కారు. ప్రతిపక్షాలలో ఐక్యత లోపించబట్టే కాంగ్రెస్ కానీ, బిజెపి కానీ అధికారంలోకి రాగలుగుతున్నాయి. 2014 లోక్‌సభ ఎన్నికల్లో బిజెపికి లభించింది 31 శాతం ఓట్లు మాత్రమే. 2019 ఎన్నికల్లో 36 శాతం ఓట్లు ఆ పార్టీకి వచ్చాయి. అంటే కనీసం 50 శాతం ఓటింగ్ కూడా లేకుండానే రెండుసార్లు బిజెపి అధికారంలోకి రాగలిగింది. కొంత కాలం క్రితం ఢిల్లీలో కొందరు మాజీ ఉన్నతాధికారులతో సమావేశమై దేశ పరిస్థితులను గూర్చి చర్చించారు. జాతీయ పార్టీని ఏర్పాటు చేస్తే దాన్ని ఎలా నడపాలి? వివిధ ప్రాంతాల ప్రజలను ఎలా ఒప్పించాలి? ఎలాం టి అజెండాను ప్రజల ముందు పెట్టాలి? అనే అంశాలపై ఇప్పటికే ఆయన కసరత్తు చేశారు. ప్రజలను ఆకట్టుకునే క్రమంలో భాగంగా తెలంగాణ మోడల్‌ను దేశానికి పరిచయం చెయ్యాలని భావిస్తున్నారు. తెలంగాణాలో రైతులకు ఇస్తున్నట్లే దేశంలోని రైతులు అందరికీ ఉచిత కరెంట్ ఇస్తామని ఇప్పటికే కెసిఆర్ ప్రకటించారు. క్రమక్రమంగా రైతుబంధు, రైతు బీమా, దళిత బంధు, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ లాంటి అనేక సంక్షేమ పథకాలను దేశం మొత్తం విస్తరించాలని, తద్వారా దేశ ప్రజలను ఆకర్షించాలని కెసిఆర్ ప్రయత్నిస్తున్నారు. జాతీయ స్థాయిలో ప్రచారం కోసం ఇప్పటికే కొన్ని మీడియా సంస్థలతో ఒప్పందాలు చేసుకున్నట్లు సమాచారం. వివిధ రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీలను కలుపుకోవడంలో లేక విలీనం చేసుకోవడమో చేస్తూ హిందీ భాషపై పట్టున్న వక్తలను ఎన్నుకుని పార్టీ ప్రచారం కోసం వినియోగించుకోవాలని కెసిఆర్ ఆలోచిస్తున్నారంటున్నారు. బిజెపి ముక్త్ భారత్ అని కెసిఆర్ ఏనాడో పిలుపిచ్చిన సంగతి మరువరాదు. దేశాన్ని పీడిస్తున్న బిజెపి పాలన నుంచి ప్రజలను రక్షించడమే తన కర్తవ్యం అని అనేక సార్లు కెసిఆర్ ప్రకటించారు. కెసిఆర్ జాతీయ పార్టీ ప్రకటన చేస్తారని వార్తలు రావడంతోనే విపక్షాలు ఆయనపై విమర్శనాస్త్రాలను ఎక్కుపెట్టడం మొదలుపెట్టాయి.

# బెజవాడ మార్కెట్లో కొత్త కోడి

కడప, అక్టోబరు 26, బెజవాడ మార్కెట్లో కొత్త కోడి కూస్తోంది.. మాంసాహార భోజన ప్రియులకి విందు చేయడానికి కొత్త కలర్ కోడి మార్కెట్లోకి వచ్చింది. ఈ కోడిలో కొలెస్ట్రాల్ తక్కువ? రుచి, ఆరోగ్యం ఎక్కువ అని చెబుతున్నారు.. చిన్నారుల నుంచీ పెద్దల దాకా అందరికీ కావల్సిన పోషకాలున్నాయట? ఆ కోళ్ళను అమ్మడానికి ఓ యువకుడు సాఫ్ట్ వేర్ ఉద్యోగం వదిలేసాడు? అసలు ఆ కోడి ఎక్కడ.. దాని గొప్పదనం ఏంటి? ఆ కోడి కథేంటి.. ఆ కోడిలో అంతేముంది? తెలుసుకుందాం పదండి. మాంసాహార ప్రియులు ఎప్పటికప్పుడు సరికొత్త రుచులను ఆస్వాదిస్తుంటారు. మటన్, చికెన్, చేపలు, రొయ్యలను ఇష్టంగా భుజిస్తారు. నాటు కోడి, బ్రాయిలర్, పెద్ద బ్రాయిలర్ కోళ్ల మాంసం మార్కెట్లో లభిస్తోంది. ఇప్పుడు కడక్ నాథ్ కోడి మాంసం మార్కెట్లోకి అందుబాటులోకి వచ్చింది. ధర ఎక్కువైనా మంచి పోషక విలువలతోపాటు రుచికరమైన ఈ మాంసాన్ని భుజించేందుకు ప్రజలు మక్కువ చూపుతున్నారు. కడక్ నాథ్ రకానికి చెందిన కోళ్లు మధ్యప్రదేశ్, చత్తీస్ గడ్ రాష్ట్రాల్లోని గిరిజన ప్రాంతాల్లో ఎక్కువగా పెరుగుతాయి. సాధారణంగా నాటుకోళ్లు వివిధ రంగుల్లో ఉంటాయి. కడక్ నాథ్ కోళ్లకు ఈకలే కాదు శరీరం మొత్తం నలుపు రంగులోనే ఉంటుంది. మెలనిన్ అనే హార్మోన్ కారణంగా ఈ కోళ్లు నలుపు రంగులో ఉంటాయి. సాధారణ కోడి మాంసంతో పోలిస్తే కడక్ నాథ్ మాంసంలో కొవ్వు శాతం చాలా తక్కువ. రుచి మాత్రం బాగుంటుంది. ఈ కారణంగా మాంసాహార ప్రియులు ఈ కోళ్లను ఇష్టపడుతున్నారు. ఈ కోళ్ల మాంసానికి మార్కెట్లో ఉన్న డిమాండ్ అంతా ఇంతా కాదు. కిలో మాంసం ధర రూ. 1000 పైనే. అంటే మటన్ ధర కంటే కడక్ నాథ్ కోడి మాంసం ధరే ఎక్కువ అన్నమాట. ధర ఎక్కువైనా మార్కెట్లో కడర్నాథ్ మాంసానికి అధిక డిమాండ్ ఉండటానికి కారణం పోషక విలువలే. కొలెస్ట్రాల్ శాతం తక్కువగా ఉండటంతో పాటు ప్రొటీన్, ఐరన్ శాతం ఎక్కువగా ఉంటుంది. ముఖ్యంగా ఈ కోళ్లకు వ్యాధి నిరోదక శక్తి ఎక్కువ. సాధారణంగా కోళ్లలో కనిపించే వ్యాధులు వీటి దరికి చేరవు. కడక్ నాథ్ జాతి కోళ్లకు పెరుగుతున్న ఆదరణ

నేపథ్యంలో ఈ రంగానికి మరింత చేయూత ఇచ్చే దిశగా ప్రభుత్వం ఆరుగులు వేస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా కుదేలైన కోళ్ల ఫారాలను తెరిచి కడక్ నాథ్ కోళ్ల పెంపకం పెంచేందుకు చర్యలు తీసుకుంటోంది. ఈ జాతి కోడి పిల్లలను పెద్ద మొత్తంలో ఉత్పత్తి చేసేం దుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. రానున్న కాలంలో గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు కడక్ నాథ్ కోడి పిల్లలను ఇచ్చే దిశగా సమాలోచన చేస్తున్నారు. కోట్లాది రూపాయల వ్యయంతో రాష్ట్ర వ్యాప్తంగా కడక్ నాథ్ కోళ్ల పెంపకంపై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని పశువర్ధకశాఖ ప్రణాళికలు సిద్ధం చేస్తుంది. విజయవాడలో ఒక యువకుడు సాఫ్ట్ వేర్ ఉద్యోగం వదిలేసి? ఈ కడక్ నాథ్ కోడి అమ్మకాలపై దృష్టి పెట్టాడు? ఈ కోళ్ల అమ్మకాల ద్వారా వచ్చే లాభాలు? సాఫ్ట్‌వేర్ ఉద్యోగంలో జీతం కంటే ఎక్కువ అని చెబుతున్నాడు.. అంతేనా.. ప్రకృతి ఒడిలో కోళ్ళ పెంపకం తో జీవనం సాగిస్తున్నాడు? అలాగే మరి కొంతమందికి ఉపాధి కూడా కల్పిస్తున్నాడు.

# బెజవాడలో పార్కింగ్ కష్టాలు

విజయవాడ, అక్టోబరు 26, విజయవాడలో వాహనదారులకు పార్కింగ్ ఆందోళనకర సమస్యగా మారింది. సరైన పార్కింగ్ స్థలాలు లేకపోవడంతో బిజీగా ఉన్న రోడ్లకు ఇరువైపులా పార్కింగ్ చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. నగరంలోని మహాత్మాగాంధీ రోడ్, కార్ల్‌మార్క్స్ రోడ్, కాంగ్రెస్ ఆఫీస్ రోడ్, టికిల్ రోడ్ సహా ప్రధాన రహదారులు ప్రతిరోజూ రద్దీగా ఉంటాయి. ముఖ్యంగా గవర్నర్‌పేట, బీసెంట్ రోడ్, నక్కల్ రోడ్, సూర్యారావుపేట, కస్తూరీబాయ్‌పేటతోపాటు ఇతర వాణిజ్య ప్రాంతాల్లో ఈ సమస్య అధికంగా ఉంది. రోడ్డుకు ఇరువైపులా అనధికార పార్కింగ్ వల్ల పాదాచారులు సైతం రహదారులపై నడవలేని పరిస్థితి నెలకొంది. నగరం రాజధాని ప్రాంతంలో భాగమయ్యాక జనాభా భారీగా పెరిగింది. 2011లో పది లక్షలు ఉన్న జనాభా ప్రస్తుతం 19 లక్షలకు చేకుందని అంచనా. వాహనాల సంఖ్య సైతం రెట్టింపైంది. ప్రస్తుతం విజయవాడలో మొత్తం 6,87,088 వాహనాలు ఉన్నాయి. ట్రాన్స్‌పోర్టు వాహనాలు 90,837 కాగా.. నాన్ ట్రాన్స్‌పోర్టు 5,96,251 ఉన్నాయి. అయితే రహదారులు మాత్రం ఇరుకిరుకుగానే ఉన్నాయి. ప్రధాన రహదారుల్లో ఉన్న వాణిజ్య భవనాల్లో 90 శాతం వాటికి పార్కింగ్ సౌకర్యాలు లేవు. నగరంలోని అత్యధిక శాతం షాపింగ్ కాంప్లెక్స్‌ల్లో పార్కింగ్ సదుపాయాలు లేవు. దీంతో షాపింగ్ కాంప్లెక్స్‌లకు వెళ్లే వాహనదారులు రహదారులపైనే తమ వాహనాలు పార్కు చేసి వెళ్తున్నారు. చాలా వరకు షాపింగ్ కాంప్లెక్స్‌లు సెల్లార్లను స్టాక్‌యార్డులుగా వినియోగిస్తున్నారు. కొన్ని చోట్ల వాహనాలను రహదారులపైనే పార్కింగ్ చేయాలని కోరుతుండటం గమనార్హం. మరికొన్ని చోట్ల పార్కింగ్ ఫీజులు అధిక మొత్తంలో షాపింగ్ కాంప్లెక్స్‌ల యాజమాన్యాలు వసూలు చేస్తుండటంతో వాహనదారులు రోడ్లపైనే తమ వాహనాలను పార్కింగ్ చేస్తున్నారు. దీంతో నగరపాలక సంస్థ అధికారులు 18 సముదాయాల్లో పార్కింగ్ ప్రదేశాల్లో నిర్మించిన కట్టడాలను తొలగించారు. 59 వాణిజ్య భవనాలకు నోటీసులు జారీ చేసినా పరిస్థితిలో మార్పు రాలేదు. నగరంలో విజయవాడ నగరపాలక సంస్థ అధికారులు చిత్తూరి కాంప్లెక్స్, కాళేశ్వరరావు మార్కెట్, ఎన్టీఆర్ కాంప్లెక్స్‌ల్లో స్మార్ట్ పార్కింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసింది. అలాగే ఎంజీ రోడ్డు, ఏలూరు రోడ్డుల్లోనూ అలాంటి పార్కింగ్ కేంద్రాలను ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేయాలని ప్రతిపాదించి తరువాత దానిని విస్మరించింది. అలాగే నగరంలో బహుళ అంతస్తుల పార్కింగ్ సముదాయాలు ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనలను అధికారులు అటకెక్కించడంతో అవి కలగానే మిగిలిపోయాయి.

కృష్ణా జిల్లా రహదారి భద్రతా సలహా కమిటీ నగరంలో పార్కింగ్ సమస్యపై దృష్టి సారించింది. నగరంలో వాణిజ్య ప్రాంతాల్లో పార్కింగ్ సముదాయాలను నిర్మించాలని వీఎంసీ అధికారులకు సూచించింది. ఇదీ ప్రతిపాదనగానే మిగిలిపోయింది. వీధుల్లో అనధికార పార్కింగ్‌పై చర్యలు తీసుకోవడంలో ట్రాఫిక్ పోలీసులు విఫలమయ్యారు. ఈ ఏడాదిలో ఇప్పటి వరకు అనధికారికంగా పార్కింగ్ చేసిన వాహనదారులపై 16వేల కేసులు నమోదు చేశారు. అయినా నేటికీ ప్రధాన రహదారులు, జంక్షన్లలో వాహనాల పార్కింగ్ కొనసాగుతూనే ఉంది. బహుళ అంతస్తుల పార్కింగ్ సముదాయాల నిర్మాణానికి ప్రతిపాదనలు రూపొందించారు నగరంలో ట్రాఫిక్ రద్దీని దృష్టిలో ఉంచుకొని బీసెంట్ రోడ్డు, వన్‌టౌన్ ప్రాంతాల్లో నిర్మించాలని నిర్ణయించాం. అయితే వన్‌టౌన్ ప్రాంతంలో వీఎంసీకి చెందిన స్థలం లేదు. ప్రైవేటు భూమి సేకరించాల్సి ఉంది. బీసెంట్ రోడ్డులో నిర్మించే భవనానికి దాదాపు రూ. 5 కోట్లకు పైగా వ్యయం అవుతుంది

# బొగ్గు దిగుమతితో ఆర్థిక భారం

నెల్లూరు, అక్టోబరు 26, ప్రభుత్వరంగ సంస్థలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయివేటు వ్యక్తులకు అప్పగిస్తున్నాయి. ఆదాయాల్లోని ఉన్న సంస్థలను ఏదొక సాకు చూపించి కార్పొరేట్ సంస్థలకు కారుచౌకగా కట్టబెడుతున్నాయి. శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలోని కృష్ణపట్నం దామోదరం సంజీవయ్య థర్మల్ పవర్ (ఎపి జెన్‌కో)ను ప్రయివేటీకరించడానికి రాష్ట్ర ప్రభుత్వం బిడ్లను ఈ నెల 20న ఆహ్వానించనుంది. టెండర్ల పత్రాలను ఆన్‌లైన్లో పెట్టనుంది. బిడ్లు వేయడానికి 21 రోజులు గడువు ఇచ్చింది. నవంబర్ చివరికి టెండర్ల ప్రక్రియ పూర్తి చేసి ప్రయివేటు వ్యక్తుల చేతిలో పెట్టడానికి సిద్ధమవుతోంది. రూ.20 వేల కోట్ల విలువైన ఈ ప్రాజెక్టును ప్రయివేటు వ్యక్తులకు 25 ఏళ్లు లీజుకు ఇవ్వాలని ఈ ఏడాది జనవరి 21న రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. దీనికి వ్యతిరేకంగా అదే రోజు నుంచి ఎపి జెన్‌కో కార్మికులు పోరుబాట పట్టారు. వీరి పోరాటానికి సిపిఎం, సిపిఐ, టిడిపి, కాంగ్రెస్, జనసేన, సిపిఐ (ఎంఎల్) మద్దతు ఇస్తున్నాయి. ప్రజల శ్రేయస్సు దృష్ట్యా విద్యుదుత్పత్తికి ఆటంకం కలగకుండా కార్మికులు చేస్తోన్న పోరాటానికి ప్రజల మన్ననలూ లభిస్తున్నాయి. ప్రతి రోజూ ఉదయం 8.30 గంటల నుంచి 9.30 గంటల వరకు ఏదొక రూపంలో వీరు ఆందోళన నిర్వహిస్తున్నారు. దామోదరం సంజీవయ్య థర్మల్ పవర్ (ఎపి జెన్‌కో)కు 2015లో అప్పటి ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబునాయుడు, కేంద్ర మంత్రి ఎం.వెంకయ్యనాయుడు ప్రారంభించించారు. ఒక్కో యూనిట్ 800 మెగావాల్ట్ సామర్థ్యంలో మూడు యూనిట్లను నిర్మిస్తున్నారు. ప్రస్తుతం రెండు యూనిట్లు పనిచేస్తున్నాయి. మూడో యూనిట్‌ను ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఈ నెల 27న ప్రారంభించనున్నారు. ఇప్పటికే రన్నింగ్‌లో ఉన్న ఒక ప్రాజెక్టులో 500 యూనిట్లు, మరో ప్రాజెక్టులో 490 యూనిట్ల విద్యుదుత్పత్తి చేస్తున్నారు. లాభాల్లో నడుస్తోంది. అయితే, నష్టాలు వస్తున్న పేరుతో ఈ ప్రాజెక్టును ప్రైవేట్ వారికి అప్పగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైందకృష్ణపట్నంలోని ఎపి జెన్‌కోకు ఆస్ట్రేలియా, ఇండోనేషియా నుంచి బొగ్గును దిగుమతి చేసుకుంటున్నారు. నేలటూరులో ప్రైవేట్ సంస్థల ఆధ్వర్యాన నిర్వహిస్తోన్న గాయత్రి థర్మల్ ప్రాజెక్టులోనూ, ఎన్‌సిపి థర్మల్ ప్రాజెక్టులోనూ ఒక యూనిట్ విద్యుదుత్పత్తికి రూ.2.60 ఖర్చవుతోంది. బొగ్గును విదేశాల నుంచి అధిక ధరలకు బొగ్గు దిగుమతి చేసుకోవాల్సి రావడంతో ఎపి జెన్‌కోలో ఒక్క యూనిట్ విద్యుదుత్పత్తికి రూ.3.90 ఖర్చు చేయాల్సి వస్తోంది. బొగ్గు దిగుమతులు, ఇతర అంశాల్లో ప్రాజెక్టులకు నష్టాలు వస్తున్నాయని యాజమాన్యం చెబుతూ వస్తోంది. ప్రస్తుతం ఈ ప్రాజెక్టులో 1200 మంది అవుట్ సోర్సింగ్ కార్మికులు, 338 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. మొత్తం ఈ ప్రాజెక్టులో 27 శాతం వాటా తెలంగాణ ప్రభుత్వానిది. ప్రైవేటీకరణను ఆ ప్రభుత్వం వ్యతిరేకిస్తోంది. ఈ ప్రాజెక్టును అదానీకి కట్టబెట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం రంగం సిద్ధం చేసింది. ఇటీవల కృష్ణపట్నం పోర్టును అదానీకి కట్టబెట్టింది.

# సంక్షేమాన్నే నమ్ముకున్న వైసీపీ



విజయవాడ, అక్టోబరు 26, వైఎస్‌ఆర్‌సీపీలో మేధోమధనం ప్రారంభం అయ్యింది. ప్రతిపక్షాల పై ఎదురు దాడి చేస్తూనే వ్యూహాత్మకంగా వ్యవహరించాలని నాయకత్వం భావిస్తోంది .ఇందుకు అవసరం అయిన అన్ని చర్యలు తీసుకునేందుకు నియోజకవర్గాల వారీగా ఉన్నపరిస్థితులను అగ్ర నాయకులు ఆరా తీస్తున్నారు. ఇప్పటికే జగన్ నియోజకవర్గాల వారీగా సమీక్షలు మెదలు పెట్టారు. అటు ప్రతిపక్ష పార్టీలు ఏకం కావాలని నిర్ణయం దాదాపుగా ఖారారు అయింది. వారిని ధీటుగా ఎదుర్కొనేందుకు వైఎస్‌ఆర్‌సీపీ పెద్దలు ప్రణాళిక సిద్ధం చేసుకున్నారు. ఏపీలో ఏడాదిన్నర ముందుగానే ఎన్నికల సందడి మె?దలైంది. ఇప్పటికే ఎన్నికలకు సంబంధించిన అంశాలు పై ప్రదాన పార్టీలు అన్ని సమాయత్తం అవుతున్నాయి. విశాఖ పట్టణం ఎయిర్ పోర్ట్ ఘటన తరువాత రాజకీయాల సమీకరణాలు కూడా మారిపోయాయి. ఇప్పటి వరకు జనసేన, బీజేపి పొత్తులో ఉన్న విషయం బహిరంగమే. అయితే విశాఖ ఎయిర్ పోర్ట్ ఘటన తరువాత ప్రతిపక్ష పార్టీలన్నీ జనసేన అదినేతకు మద్దతు ఇచ్చాయి. కాంగ్రెస్ తో పాటుగా వామపక్షాలు,టీడీపీ కూడ జనసేనకు సపోర్ట్ గా , వైసీపీని టార్గెట్ చేసి విమర్శలు చేశాయి .అంతే కాదు టీడీపీ అదినేత చంద్రబాబు ఒక అడుగు ముందుకు వేసి జనసేన అదినేత తో సమావేశం అయ్యారు .దీంతో రాజకీయాలు ఒక్క సారిగా మారిపోయాయి. ప్రస్తుత రాజకీయ పరిణామాల్ని వైఎస్‌ఆర్‌సీపీ పెద్దలు గమనిస్తున్నారు. తాము ముందు నుండి చెబుతున్న విధంగా జనసేన, టీడీపీ వేర్వేరు కాదని రాజకీయంగా ఎకం అయ్యి,పొత్తులతో ఎన్నికలకు వెళుతున్నారని వైసీపీ విమర్శలు ప్రారంభించింది. అదే స్దాయిలో టీడీపీ నేతలు కూడ వైసీపీ కి కౌంటర్ ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ లో జనసేన,టీడీపీ కీలకం..బీజేపికి కేంద్రంలో పట్టు ఉన్నప్పటికి ఏపీలో రాజకీయంగా ప్రభావితం చేసే పరిస్దితి లేకపోవటంతో, వామపక్షాలను కలుపుకొని టీడీపీ, జనసేన ఎన్నికలకు వెళ్లేందుకు రూట్ క్లియర్ అయ్యిందనే సంకేతాలు కనిపిస్తున్నాయి. వైసీపీ కూడ తన రూట్ మ్యాప్ ను రెడీ చేసుకుటోంది.

## వాల్తేరు డివిజన్ పై కష్టాలు

విశాఖపట్టణం, అక్టోబరు 26,విశాఖ కేంద్రంగా ఉన్న వాల్తేరు రైల్వే డివిజన్‌ను కేంద్రంలోని ప్రభుత్వం ఎత్తివేయడమే కాకుండా, ఈ డివిజన్ పరిధిలోని పలు రైలు ప్రాజెక్టుల వైపు కన్నెత్తి కూడా చూడడం లేదు. వాల్తేరు పరిధిలో సర్వే పూర్తయి ఏళ్లు గడుస్తున్నా కీలకమైన థర్డ్ లైన్, డబ్లింగ్, ఎలక్ట్రిఫికేషన్ పనుల విషయంలో తీవ్ర తాత్సారం చేస్తోందిదేశంలోనే కీలకమైన రైల్వే కేంద్రం వాల్తేరు (విశాఖపట్నం). ప్రతి రోజూ 120 రైళ్లు ఈ మహానగరం మీదుగా దేశంలోని వివిధ ప్రాంతాలకు రాకపోకలు సాగిస్తున్నాయి. కోవిడ్-19 వచ్చాక ప్రస్తుతం 90 రైళ్లు నడుస్తున్నాయి. రైళ్ల రద్దీ కారణంగా విశాఖపట్నం అవుటర్‌లో వాటిని నిలిపేయడం, ట్రాఫిక్ డైవర్షన్ నిత్యకృత్యమైంది. రైలు లైన్ల పనుల్లో కేంద్ర ప్రభుత్వం చొరవ చూపకపోవడమే ఇందుకు కారణం. గోపాలపట్నం- విశాఖపట్నం ఎనిమిది కిలోమీటర్ల థర్డ్ లైన్ కోసం 2015లోనే సర్వే పూర్తయినా నేటికీ నిధులు విడుదల చేయలేదు. అప్పట్లో రూ.106 కోట్లు అంచనా వేయగా, జాప్యం కారణంగా ఇప్పుడు నిర్మాణ వ్యయం రూ.160 కోట్లకు పెరిగింది. ఈ లైను పూర్తి కానందున విశాఖపట్నం జంక్షన్‌కు సమీపాన రైళ్లను గంటల కొద్దీ నిలిపేయాల్సి వస్తోంది. కంచరపాలెం, గోపాలపట్నం, అనకాపల్లి, దువ్వాడ వద్ద ఇది నిత్యకృత్యంగా మారిపోయింది. విజయనగరం-పలాస (బైపాస్ లైన్) సర్వే పూర్తయింది. రూ.1200 కోట్లు అంచనా వ్యయంతో రూపొందించబడిన థర్డ్ లైన్ పనులకు మోక్షం కలగడం లేదు. పాత రైలు ప్రాజెక్టు గోపాలపట్నం-విజయనగరం థర్డ్ లైన్ ఒక్కటే 2014 నుంచి 2021 వరకూ బిజెపి పాలనలో పూర్తయింది. విజయనగరం-టిట్లాగర్ 3వ లైనుకు క్లియరెన్స్ ఇవ్వలేదు. కెకెలైన్ డబ్లింగ్, ఎలక్ట్రిఫికేషన్ రూ.7 వేల కోట్లతో 470 కిలోమీటర్లు జరగాల్సిన ప్రాజెక్టుకు కేంద్ర రైల్వే బోర్డు అనుమతి ఇవ్వలేదు. రూ.1,200 కోట్లతో రాయగడ-కోరాపుట్ 170 కిలోమీటర్ల డబ్లింగ్ పనులకు అతీగతీ లేదు. రైల్వే చరిత్రలో ఏటా రూ.6,500 కోట్లు టర్నోవర్ సాధించడంలోనూ, రైలు ట్రాఫిక్‌లోనూ కీలకమైన వాల్తేరు రైల్వే డివిజన్ ఆంధ్రప్రదేశ్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల పరిధిలో విస్తరించి ఉంది. ఉత్తరాంధ్రలోని విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళంలోపాటు ఒడిశాలోని కోరాపుట్, రాయగడ, గజపతి జిల్లాలు, ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్, దంతేవాడ కూడా దీని పరిధిలోనే ఉన్నాయి. వాల్తేరు రైల్వే డివిజన్‌ఉసురు తీసిన బిజెపి ప్రభుత్వం, దీని పరిధిలోని పలు ప్రాజెక్టులను చేపట్టకుండా ఉత్తరాంధ్రకు తీవ్ర అన్యాయం చేస్తుండడం పట్ల విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

# పొత్తుల లెక్క...

విజయవాడ, అక్టోబరు 26,కూటములు ఏ మేరకు సక్సెస్ అయ్యాయి. అన్ని పార్టీలు కలిస్తే తమ ఏకైక శత్రువును ఓడించగలరా? పొత్తులతో ఓట్ల శాతం పెరుగుతుందా? ఇప్పుడు అటెన్షన్ అంతా ఆంధ్రప్రదేశ్ పాలిటిక్స్ పైనే. సుదీర్ఘకాలం తర్వాత చంద్రబాబు, పవన్ కల్యాణ్ లు కలవడం అనేక చర్చలకు దారితీసింది. వచ్చే ఎన్నికలకు మహా కూటమితో జగన్ ను ఎదుర్కొనాలన్నది చంద్రబాబు ఆలోచనగా కనపడుతుందంటున్నారు. ప్రస్తుతం జగన్ ఉన్న పరిస్థితుల్లో ఒంటరిగా ఏ పార్టీ ఎదుర్కొనలేదన్న భావన అందరిలోనూ ఉంది. అందుకే అందరూ ఒక్కటయి జగన్ ను పదవి నుంచి దింపే ప్రయత్నాలు చేయాలన్నది వారి ప్లాన్. 2009 ఎన్నికల్లో... అయితే గతంలో కూటములు ఏర్పడ్డా ఏ మేరకు సక్సెస్ అయ్యాయి అంటే చరిత్ర చెబుతుంది లేదనే. 2004లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో వైఎస్ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. దీంతో 2009లో వైఎస్ ను దించేటందుకు మహాకూటమి ఏర్పడింది. అప్పుడు తెలంగాణ రాష్ట్రాన్ని బలంగా కోరుకునే టీఆర్ఎస్ ను కూడా తమ కూటమిలోకి చంద్రబాబు ఆహ్వానించారు. సెంటిమెంట్ పనిచేస్తుందని భావించారు. టీడీపీ, టీఆర్ఎస్, వామపక్షాలు కలిసి మహా కూటమిగా ఏర్పడ్డాయి. 294 అసెంబ్లీ నియోజకవర్గాలకు గాని కాంగ్రెస్ 157 స్థానాల్లో విజయం సాధించగా, మహాకూటమి 106 స్థానాలకే పరిమితమయింది. ప్రజారాజ్యం పార్టీకి 18 స్థానాలు వచ్చాయి. ప్రజారాజ్యం వల్ల తాము అధికారంలోకి రాలేకపోయామని అప్పట్లో టీడీపీ నేతలు చెప్పుకొచ్చారు. కానీ సంక్షేమ పథకాలే వైఎస్ ప్రభుత్వాన్ని గట్టెక్కించాయి. అసదుద్దీన్ ఒవైసీ గత తెలంగాణ ఎన్నికల్లో... ఇక గత తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలను కూడా ఉదాహరణగా తీసుకోవచ్చు. కాంగ్రెస్, తెలుగుదేశం, తెలంగాణ జన సమితితో పాటు సీపీఐని కలుపుకుని మహాకూటమిని ఏర్పాటు చేశారు. రెండోసారి అంటే 2018లో జరిగిన ఎన్నికల్లో కేసీఆర్ ను గద్దె దించాలని ఈ కూటమి ఏర్పడింది. తన పార్టీ సిద్ధాంతాలకు విరుద్ధమైనప్పటికీ బలమైన కేసీఆర్ ను పదవి నుంచి తప్పించేందుకు చంద్రబాబు తొలిసారి కాంగ్రెస్ తో చేతులు కలిపారు. కానీ 2014 కన్నా ఈ ఎన్నికల్లో టీఆర్ఎస్ కు ఎక్కువ స్థానాలు లభించడమే కాకుండా కేసీఆర్ మరింత బలపడ్డారు. ఇప్పుడు కూడా సంక్షేమ పథకాలే కేసీఆర్ విజయానికి కారణాలని రాజకీయ విశ్లేషకులు సయితం చెప్పిన విషయం. పైగా ఇతర పార్టీలపై నమ్మకం ప్రజల్లో లేకపోవడం కూడా కేసీఆర్ కు గత ఎన్నికల్లో కలసి వచ్చిందన్న కామెంట్స్ కూడా అప్పట్లో వినపడ్డాయి. ఇప్పుడు మరోమారు ఆంధ్రప్రదేశ్ లో మహాకూటమి పేరు వినిపిస్తుంది. టీడీపీ, జనసేన, కమ్యునిస్టు పార్టీలు కలిసి ఒక కూటమిగా ఏర్పడాలని దాదాపుగా ఒక నిర్ణయానికి వచ్చాయి. కాంగ్రెస్, బీజేపీలను దూరం పెట్టినా ఇక్కడ ఈ పార్టీలు మాత్రం కలవడం దాదాపు ఖాయమయిపోయినట్లే అనుకోవాలి. అది మహాకూటమి అనుకోవాలా? లేదా మరో పేరు పేరుతో ప్రజల ముందుకు వస్తుందా? అన్నది పక్కన పెడితే కూటమి మాత్రం ఖాయంగా ఏర్పడుతుందని చెప్పాలి. ఇప్పుడు జగన్ ను కుర్చీ నుంచి దించడమే లక్ష్యం. అయితే ఇప్పుడు కూడా జగన్ సంక్షేమ కార్యక్రమాలతో దూసుకు వెళుతున్నారు. మరి 2024 ఎన్నికల్లో కూటమి వైపు ప్రజలు మొగ్గుతారా? లేదా మళ్లీ పాత కథే రిపీట్ అవుతుందా? అన్నది మాత్రం భవిష్యత్ లో తేలనుంది.

## ఆస్థుల కోసమే అమరావతి ఆరాటం

గుడివాడ గుడివాడ 17వ వార్డులో కడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మాజీ మంత్రి కొడాలి నాని పాల్గొన్నారు. అధికార యంత్రాంగంతో కలిసి ఇంటింటికి తిరుగుతూ ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. నాని మాట్లాడుతూ ఆస్తుల కోసమే అమరావతి రైతుల ఆరాటం. ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రజలది ఆకలి పోరాటమని అన్నారు. తమ ఆస్తులు మాత్రమే పెరగాలని అమరావతి రైతులు, పెట్టుబడిదారులు ఆరాటపడుతున్నారు. చంద్రబాబు సృష్టించిన మాయా లోకమే భ్రమరావతి. రాష్ట్రంలో అందరూ బాగుండాలని జగన్ కోరుకుంటున్నారు. అందరూ బాగుండాలని 95% ప్రజలు కోరుకుంటున్నారు. మేము మాత్రం బాగుండాలని అమరావతి రైతులు విచిత్రంగా మాట్లాడుతున్నారు. రాష్ట్ర ముక్కలు కాకుండా చూడాల్సిన బాధ్యత అందరిది. ఆరు నూరైనా మూడు రాజధానులను కొనసాగిస్తామని అన్నారు.

## వరుసగా కోర్టులో ఎదురుదెబ్బలు

విజయవాడ, అక్టోబరు 26, ఇళ్ల స్థలాల కోసం ఆవ భూముల్ని కేటాయించడాన్ని సవాల్ చేసిన రిట్ పిటిషన్లను హైకోర్టు డిస్మిస్ చేసింది. పేద ప్రజలకు ఇళ్ల వసతి కల్పనకు ప్రభుత్వం తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ, రాజానగరం మండలాల్లోని ఆవ భూములను సేకరించింది. భూముల కొనుగోళ్ల పేరుతో అక్రమాలు జరిగాయన్న పిటిషన్లను చీఫ్ జస్టిస్ పికె మిశ్రా, న్యాయమూర్తి జస్టిస్ డివిఎస్ఎస్ సోమయాజులుతో కూడిన డివిజన్ బెంచ్ కొట్టేస్తూ.. మంగళవారం తీర్పు వెలువరించింది. హైకోర్టు స్టే వల్ల 40 వేలమంది పేదలకు ఇళ్ల పట్టాల మంజూరు ప్రక్రియ నిలిచిపోయిందని, స్టే ఎత్తేయడమే కాకుండా రిట్లను డిస్మిస్ చేయాలని ప్రభుత్వం తరపున అదనపు ఎజి పి సుధాకర్‌రెడ్డి చేసిన వినతిని బెంచ్ ఆమోదించింది. ఆవ భూముల కొనుగోళ్లపై సిబిఐ దర్యాప్తునకు ఆదేశించాలని కోరుతూ ఆ జిల్లాకు చెందిన ఎ శ్రీనివాసరావు రెండేళ్ల క్రితం పిల్ దాఖలు చేశారు. తర్వాత పలు రిట్లు దాఖలయ్యాయి. ఇళ్ల పట్టాలు కేటాయింపు చేయవద్దని గతంలోని మధ్యంతర ఉత్తర్వులను హైకోర్టు రద్దు చేసింది.విశాఖ ఎయిర్‌పోర్టులో మంత్రులపై దాడి చేశారన్న అభియోగాలతో విశాఖ విమానాశ్రయ పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లను కొట్టేయాలని జనసేన దాఖలు చేసిన కేసులో మధ్యంతర ఉత్తర్వుల జారీకి హైకోర్టు నిరాకరించింది. కేసులోని నిందితులు కాకుండా ఇతరులు రిట్ దాఖలు చేస్తే ఏ విధంగా ఉత్తర్వులు జారీ చేయగలమని జనసేనను ప్రశ్నించింది. పోలీసులు కౌంటర్ దాఖలు చేయాలని జస్టిస్ సిహెచ్ మానవేంద్రనాథ్‌రారు నోటీసులు జారీ చేశారు. విచారణను 2 వారాలకు వాయిదా వేశారు. మరో కేసులో భాగంగా విశాఖలో జనవాణి పేరిట సభ నిర్వహించేందుకు పోలీసులకు దరఖాస్తు చేసుకోవచ్చునని, పోలీసులు అనుమతివ్వకపోతే హైకోర్టుకు రావచ్చునని అన్నారు.మహిళా, శిశు సంక్షేమశాఖలో అంగన్వాడీ వర్కర్లకు ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్లుగా ప్రమోషన్ ఇవ్వరాదని సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వుల విషయంలో అక్కడే తేల్చుకోవాలని డివిజన్ బెంచ్ ప్రకటించింది. సింగిల్ జడ్జి ఉత్తర్వులను కొట్టేయాలని ప్రభుత్వం దాఖలు చేసిన అప్పీల్ పిటిషన్‌ను చీఫ్ జస్టిస్ పికె మిశ్రా, న్యాయమూర్తి జస్టిస్ డివిఎస్ఎస్ సోమయాజులుతో కూడిన డివిజన్ బెంచ్ విచారణ జరిపింది. అయితే, విశాఖ జోన్‌లో ఎక్స్‌టెన్షన్ అధికారుల నియామక ప్రక్రియను నిర్వహించేందుకు ఉత్తర్వులు జారీ చేసింది. ఏలూరు, ఒంగోలు, కర్నూలు జోన్ల వ్యవహారంపై సింగిల్ జడ్జి ఇచ్చిన స్టేను రద్దు చేయలేమని, దీనిని సింగిల్ జడ్జి వద్దనే పరిష్కరించుకోవాలని చెప్పింది. రాత పరీక్ష నిర్వహించి ఇంగ్లీషులో ప్రావీణ్య పరీక్ష పెట్టకపోవడాన్ని తప్పుపడుతూ దాఖలైన కేసుల్లో అభ్యర్థులకు అనుకూలంగా గతంలో స్టే ఉత్తర్వులు వెలువడ్డాయి. ఫైనల్ మెరిట్ రిస్టును ఆఫీసర్లు ప్రకటించే అవకాశం ఉందన్న అభ్యర్థుల వినతి మేరకు వెలువడిన స్టే ఉత్తర్వులను సవాల్ చేసిన అప్పీల్ పిటిషన్ తిరిగి ఆయన దగ్గరకే చేరనుంది.

## జనసేనతో కలిసే పోటీ

గుంటూరు, అక్టోబరు 26, ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పుడు పొత్తుల రాజకీయాలు నడుస్తున్నాయి. ఎవరెవరు పొత్తులు పెట్టుకుంటున్నారు.. పెట్టుకోబోతున్నారన్న అంశంపై విస్తృతంగా చర్చలు జరుగుతున్నాయి. ఇటీవల పవన్ కల్యాణ్, చంద్రబాబు సమావేశం కావడంతో టీడీపీ , జనసేన కలిసి పోటీ చేస్తాయన్న అంచనాకు రాజకీయవర్గాలు వస్తున్నాయి. ఈ కూటమిలో బీజేపీ కూడా చేరుతుందని 2014 కాంబినేషన్ రిపీట్ అవుతుందని చెబుతున్నారు. ఈ ప్రచారం బీజేపీ హైకమాండ్ వరకూ చేరింది. దీంతో వారు క్లారిటీ ఇచ్చేశారు. తెలుగుదేశం పార్టీతో ఎట్టి పరిస్థితుల్లోనూ పొత్తులు పెట్టుకునేది లేదని .. ఆంధ్రప్రదేశ్ బీజేపీ ఏపీ కో-కన్వీనర్ సునీల్ ధియోధర్ తేల్చి చెప్పారు. ఈ అంశంపై ఢిల్లీలో ప్రత్యేకంగా మీడియాతో మాట్లాడారు. తెలుగుదేశం పార్టీతో తాము గతంలో పొత్తులు పెట్టుకున్నామని తీవ్రంగా నష్టపోయామని సునీల్ ధియోధర్ గుర్తు చేశారు. అయితే జనసేనతో మాత్రం పొత్తు కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ, జనసేన కలిసి పోటీ చేస్తాయని చెప్పారు. పవన్ కల్యాణ్ రోడ్ మ్యాప్ వ్యవహారాన్ని తాము అంతర్గతంగా చర్చించుకుంటామని తెలిపారు. రోడ్డు మ్యాప్‌పై మీడియాతో పవన్ మాట్లాడాల్సిన అవసరం లేదన్నారు. విశాఖపట్నంలో చోటుచేసుకున్న ఘటనకు సంబంధించి బీజేపీ నేతలు చాలా మంది జనసేన అధినేత పవన్ కల్యాణ్‌తో మాట్లాడారని చెప్పారు. వైసీపీ, టీడీపీలు రెండు దొంగ పార్టీలేనని విమర్శించారు. అధికార వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ, ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీకి ప్రత్యామ్నాయంగా బీజేపీ-జనసేన కూటమిని ప్రజలు భావిస్తున్నారని ఆయన చెప్పారు. ఏపీ బీజేపీ మాజీ అధ్యక్షుడు కన్నా లక్ష్మీ నారాయణ వ్యవహారాన్ని తాము సీరియస్‌గా తీసుకోవడం లేదని సునీల్ ధియోధర్ ప్రకటించారు. కన్నా లక్ష్మీ నారాయణ కామెంట్స్‌పై సోము వీర్రాజు స్పందించారని.. అంతకు మించి తాను చెప్పేదేం లేదని అన్నారు. ఏపీ బీజేపీ అధ్యక్షుడు సోము వీర్రాజు తీరుపై కన్నా లక్ష్మీనారాయణ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన తీరు వల్లే పార్టీ నష్టపోతోందని మండిపడ్డారు. ఆయనను ఏపీ బీజేపీ చీఫ్‌గా తొలగించాలన్న డిమాండ్ కూడా కన్నా వర్గీయులు చేశారు. పలువురు బీజేపీ సీనియర్లు అదే డిమాండ్ చేశారని.. అంతర్గతంగా పార్టీ హైకమాండ్‌పై ఒత్తిడి పెంచుతున్నారని చెబుతున్నారని చెబుతున్నారు. అయితే సునీల్ ధియోధర్ మాత్రం సోము వీర్రాజుకు మద్దతుగా నిలబడుతున్నారు. టీడీపీతో కలవం కానీ.. ఎట్టి పరిస్థితుల్లోనూ జనసేనతో కలిసి పోటీ చేస్తామని బీజేపీ నేతలు చెబుతున్నారు. కానీ పవన్ కల్యాణ్ మాత్రం బీజేపీతో కటీఫ్ చెప్పినట్లుగా మాట్లాడుతున్నారు. తాను రోడు మ్యాప్ కోసం చాలా కాలంగా ఎదురుచూస్తున్నానని పవన్ అన్నారు. రాష్ట్రంలో రాజకీయ ముఖచిత్రం మారబోతుందని అన్నారు. తనకు మోదీ, బీజేపీ అంటే గౌరవమని... అలాగని ఊడిగం చేయనని స్పష్టం చేశారు. బీజేపీతో పొత్తు పెట్టుకోవడం వల్ల ఎలాంటి లాభం లేదని.. టీడీపీతో వెళ్తేనే వైఎస్ఆర్‌సీపీని ఓడించగలమని పవన్ అనుకుంటున్నారు. కానీ బీజేపీ మాత్రం పవన్ తమతోనే వస్తారని గట్టి నమ్మకంతో ఉంది.

## అనూష కుటుంబాన్ని పరామర్శించిన బద్వేల్ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

బద్వేలు అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన విద్యార్థిని అనుషా కుటుంబాన్ని బుధవారం బద్వేల్ ఎమ్మెల్యే డాక్టర్ సుధా, వైకాపా ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి పరామర్శించారు బద్వేల్ లో రెండవ సంవత్సరం డిగ్రీ చదువుతున్న విద్యార్థిని అనూష ఈనెల 23వ తేదీ సిద్ధవటం పెన్నా నదిలో శవమై కనిపించిన విషయం తెలిసిందేఅనుష ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు ప్రకటించారు కాగా అనూష కుటుంబాన్ని ఎమ్మెల్యే ఎమ్మెల్సీ వైకాపా నాయకులు పరామర్శించి వారిని ఓదార్చారు. అనూష తల్లిదండ్రుల నుంచి వివరాలు తెలుసుకున్నారు, బి కోడూరు మండలం మరాఠీ పల్లె అనూష స్వగ్రామం స్వగ్రామం నుంచి ప్రతిరోజు బద్వేల్ కు చదువుకునేందుకు వచ్చేది ఈ నెల కళాశాలకు అని బయలు దేరి కనిపించకుండా పోయింది ఆ తర్వాత మూడు రోజులకు ఆమె శవంగా మారింది,

# ఉచిత విద్యుత్ పథకం ఎత్తి వేతకే మోటర్లకు మీటర్లు

కడప వ్యవసాయ రంగానికి నాణ్యమైనవిద్యుత్తుసరఫరాచేయడానికి ,విద్యుత్ చౌర్యాన్ని అరికట్టేందుకు వ్యవసాయ పంపుసెట్లకు స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేస్తున్నామని వైకాపా ప్రభుత్వం చెప్పడం పచ్చి మోసం అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి ధ్వజమెత్తారు.బుధవారం కడప నగరంలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం ఇందిరా భవన్ లో జిల్లా అధ్యక్షుడు నీలి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో తులసిరెడ్డి మాట్లాడుతూ, తాటి చెట్టు ఎందుకు ఎక్కావంటే కల్లు కోసం కాదు, దూడ గడ్డి కోసం అన్నట్లు జగన్ ప్రభుత్వ వైఖరి ఉందన్నారు ఉచిత విద్యుత్ పథకాన్ని ఎత్తివేసి తద్వారా ఏడాదికి 9,000 కోట్ల రూపాయల ఆర్థిక భారాన్నితగ్గించుకొనేటందుకు, కేంద్ర ప్రభుత్వం నుండి అదనంగా 2,500 కోట్ల రూపాయలు అప్పు తెచ్చుకునేటందుకు, మీటర్ల కొనుగోలులో కమిషన్ కొట్టే టందుకు ప్రభుత్వం మోటార్లకు స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేస్తుందని వివరించారు.వ్యవసాయ రంగానికి ఉచిత విద్యుత్ సరఫరా పథకం కాంగ్రెస్ పార్టీ మానస పతకమని ,2004 కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో దీనిని చేర్చడంజరిగిందన్నారు.వ్యవసాయ రంగానికి ఉచిత విద్యుత్ సరఫరా చేస్తే విద్యుత్ రంగం సంక్షోభం లో పడుతుందని, కరెంటు తీగల్లో కరెంటు ప్రవహించదని, కరెంటు తీగల మీద బట్టలు ఆరవేసు కోవడానికి ఉంటుందని ఆనాడు చంద్రబాబు తదితర టిడిపి నాయకులు ఎగతాళి చేసినప్పటికీ, వ్యవసాయము దండుగ కారాదు పండుగ చేయాలన్న సదుద్దేశంతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తూనే తొలి సంతకం ఆఫైలు మీదనే చేసి 2004 మే 14 నుండి ఈ పథకాన్ని అమలులోకి తెచ్చిందని, ఈ పథకం అమలులోకి వచ్చినప్పటినుండి రైతులు కంటినిండా నిద్రపోతున్నా రన్నారు.అటువంటి రైతు అనుకూల పథకాన్ని రద్దు చేయాలని జగన్ ప్రభుత్వం నిర్ణయించడం శోచనీయం ,వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగించడం రైతుల మెడలకు ఉరితాళ్లు బిగించడమే కాబట్టి ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మోటార్లకు బిగించిన మీటర్లను తొలగిస్తుందని వ్యవసాయ రుణాలను మూడు లక్షల రూపాయల వరకు మాఫీ చేస్తుందని చెప్పారు.జగన్ ప్రభుత్వానికి రాజధాని అంటే అర్థం తెలియదని ఒకటికి, మూడుకి తేడా తెలియదని ఘాటుగా విమర్శించారు. రాష్ట్ర సచివాలయం ఉండే ప్రాంతాన్ని మాత్రమే రాజధాని అంటారు అని,అసెంబ్లీ ఉన్న ప్రాంతాన్ని, హైకోర్టు ఉన్న ప్రాంతాన్ని రాజధాని అనరు అని, కానీ జగన్ ప్రభుత్వం సచివాలయాన్ని ,అసెంబ్లీని హైకోర్టును కూడా రాజధాని అంటూ ప్రజలను మభ్యపెట్టడం దురదృష్టకరం అన్నారు.దేశంలో 13 రాష్ట్రాలలో రాజధాని వెలుపల హైకోర్టులు ఉన్నాయి. ఈ హైకోర్టు ఉన్న ప్రాంతాలను రాజధాని అనరు. అదే విధంగా మూడు రాష్ట్రాలలో రాజధాని వెలుపల కూడా అసెంబ్లీ భవనాలు ఉన్నాయి. వాటిని రాజధాని అనరు. రాష్ట్ర సచివాలయాన్ని రాజధాని ప్రస్తుతం రాష్ట్ర నడిబొడ్డులో ఉన్న అమరావతి లోనే కొనసాగించాలి. విశాఖలో ఏడాదికి ఒక అసెంబ్లీ సెషన్ పెట్టే విధంగా అసెంబ్లీ భవనం నిర్మించాలి హైకోర్టును కర్నూలులో ఏర్పాటు చేసి ,హైకోర్టు బెంచిని అమరావతిలో ఏర్పాటు చేయాలి లేదా అమరావతిలో హైకోర్టును కొనసాగించి బెంచిని కర్నూలులో ఏర్పాటు చేయాలన్నారు.మీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నీలి శ్రీనివాసరావు, రాష్ట్ర నేత సత్తార్, ఎన్.ఎస్.యు.ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొజ్జా తిరుమలేష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రసాద్, కార్యదర్శి సాదిక్ అలీ, ఎస్సీ సెల్ నగర అధ్యక్షుడు ఆనంద్ పాల్గొన్నారు

## రాధాకృష్ణ నగర్,కాగితాల పెంటలో కమీషనర్ పర్యటన

కడప నగర పరిధిలో ప్రతి రోజూ మార్నింగ్ విసిట్లో భాగంగా కమిషనర్ జి ఎస్ ఎస్ ప్రవీణ్ చంద్ బుధవారం 25 వ రాధాకృష్ణ నగర్, 23వ వార్డు నాగరాజు పేట, 44వ వార్డ్ కాగితాలపెంట ప్రాంతాలను పరిశీలించారు రాధాకృష్ణ నగర్ మస్టర్ పాయింట్ నందు పారిశుద్ధ్య కార్మికులతో మాట్లాడుతూ వారికి చేరవలసిన పనిముట్లు చేతి గ్లౌసెలు అందరికీ అందజేసే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత మలేరియా విభాగ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.రాధాకృష్ణ నగర్ ప్రాంతం నందు ఉన్న నెహ్రూ పార్కులు పరిశీలించారు అక్కడ చేయవలసిన అభివృద్ధి పనులను చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు తెలిపారు, అనంతరం మెయిన్ రోడ్ స్లీపింగ్ ఉదయాన్నే పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా మీడియం నందు చెత్తను తీసివేసే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత శానిటేషన్ విభాగ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.అనంతరం గూగుల్ మ్యాప్ ద్వారా చెత్తను స్వీకరించే మార్గ ప్రక్రియలను సూచించారు.నాగరాజు పేట ప్రాంత తనిఖీల్లో భాగంగా అక్కడ పనిచేయుచున్న పారిశుద్ధ్య కార్మికులతో వారి క్షేమాన్ని అడుగుతూ అదేవిధంగా వారి యొక్క పనితీరు గురించి అడిగి తెలుసుకున్నారు పలువురు కార్మికులకు ఉన్న సమస్యల వివరాలను తెలుసుకున్నారు వాటిని తక్షణమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత పబ్లిక్ హెల్త్ విభాగ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఇంటింటి చెత్త స్వీకరణలో ఎటువంటి జాప్యం ఉండరాదని అదేవిధంగా తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా ప్రజలకు అవగాహన కల్పిస్తూ చెత్తను స్వీకరించే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత శానిటేషన్ విభాగ అధికారులకు తెలిపారు.కాగితాల పెంట ప్రాంతం నందు పలువురు ప్రజలతో మాట్లాడుతూ చతస్వీకరణలో ప్రతిరోజు పారిశుద్ధ్య కార్మికులు చెత్తన స్వీకరిస్తున్నారా లేదో అడిగి తెలుసుకున్నారు అదేవిధంగా ప్రజలకు తడి చెత్త పొడి చెత్త పై అవగాహన కల్పించారు. క్లీన్ కడప సాధించాలంటే ప్రజలు ప్రతి ఒక్కరూ సహకరిస్తేనే కడప నగరాన్ని అభివృద్ధి పరంగా తీసుకు వెళ్ళుటకు సులభతరం అవుతుందని తెలిపారు

## కమలం...రాజసూయ యాగం..?



హైదరాబాద్, అక్టోబరు 26, (న్యూస్ పల్స్)రాజసూయం అంటే ప్రాచీన భారతదేశపు రాజులు తమ సార్వభౌమత్వాన్ని ప్రకటించుకోవడానికి చేసే ఒక వైదిక క్రతువు. రాజు నుంచి చక్రవర్తిగా మారే క్రమంలో ఈ యాగాన్ని నిర్వహిస్తారు. మహాభారతంలో ధర్మ రాజు రాజసూయ యాగం చేసినట్లు ప్రముఖంగా ప్రస్తావించబడి ఉంది. ఈ యాగం చివరలో ధర్మ రాజు శ్రీకృష్ణునికి అగ్ర తాంబూలం ఇవ్వబోగా అందరూ అంగీకరించినా శిశు పాలుడు అంగీకరించక, కృష్ణుణ్ణి తులనాడతాడు. శ్రీకృష్ణుడు అతని నూరు తప్పులు క్షమించి తర్వాత తన సుదర్శన చక్రంతో సంహరి స్తాడు.మునుగోడు ఉప ఎన్నిక తర్వాత రాష్ట్రంలో రాజకీయ రాజసూయ యాగం చేస్తామని మాజీ ఎంపీ, బీజేపీ నేత బూర నర్సయ్యగౌడ్ ప్రకటించారు. తమ పార్టీ ముఖ్యులతో కలిసి కేంద్రం పథకాలు, అభివృద్ధిని.. టీఆర్ఎస్ ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తామని పేర్కొన్నారు. ఉప ఎన్నిక తర్వాత బీజేపీలో చేరి కలు వెల్లు వలా ఉంటాయని చెప్పారు. తెలంగాణలో సంక్షేమ పథకాల స్ఫూర్తి ప్రదాత ఎవరో త్వరలో వెల్లడిస్తామని తెలిపారు. బీజేపీ మునుగోడు ఉప ఎన్నిక దృష్ట్యా తెలంగాణాలో కేసీఆర్‌ను శిశుపాలునిగా భావించి వారి పాలన లోపాలను ఫుల్ సౌండ్‌లో మైకుల్లో మళ్లీ మరో మరోసారి ప్రజల చెవులు చిల్లులు పడేలా వినిపించి టీఆర్ ఎస్‌ను గద్దె దించేయ మని యుద్ధానికి ఓటర్లను సమాయత్తం చేస్తుందిట. మును గోడు భారీ మెజారిటీతో గెలిచి ప్రధాని మోదీకి, కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు విజయాన్ని కానుకగా ఇవ్వడానికి బీజేపీ శ్రేణులు ఇలా సిద్ధమవుతున్నారనే అనుకోవాలేమో!ముందుముఖ్యంగా, మునుగోడు నియోజకవర్గంలో ఫ్లోరైడ్ సమస్య లేదంటున్న మంత్రి హరీశ్, అక్కడ ఫ్లోరోసిస్ పరిశోధన కేంద్రం ఏర్పాటు చేయాలని ఎందుకు అడుగుతున్నారో చెప్పాలని బూర డిమాండ్ చేశారు. బీజేపీలో చేరాక తొలిసారిగా రాష్ట్ర కార్యాలయానికి వచ్చిన బూర.. మీడియాతో మాట్లా డారు. ఉద్యమ వ్యతిరేకులు, పక్క రాష్ట్రం నాయకులకు టీఆర్ఎస్ అడ్డాగా మారిందని విమర్శించారు. ప్రగతి భవన్‌లోకి వెళ్లాలంటే ప్రజలకు వీసా దొరకట్లేదని అన్నారు. ఉమ్మడి ఏపీలో కంటే కఠినమైన నిర్బంధాలు కొనసాగుతున్నాయని చెప్పారు. సినిమాల్లో ఒకప్పుడు సిల్క్ స్మిత పాపులర్. ఇప్పుడు మునుగోడు నియోజకవర్గంలో మంత్రి మల్లారెడ్డిని చూస్తే అదే అభిప్రాయం కలుగుతోంది. లింగభేదం ఒక్కటే తేడా అని అన్నారు. డబుల్ బెడ్‌రూం ఇళ్ల పై 2014 ఎన్నికల ముందు కేసీఆర్ చూపించిన సినిమా దృశ్యాలను మరిచిపోలేకపోతున్నానని నర్సయ్య తెలిపారు.

## నకిలీ సీడ్స్ పత్తి విత్తనాల వల్ల నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

### సీపీఐ జిల్లా నాయకుల డిమాండ్

నంద్యాల నకిలీ పత్తి విత్తనాల వల్ల నష్టపోయిన రైతులు ఎకరాకు లక్ష రూపాయలు నష్ట పరిహారం ఇచ్చి సీడ్ కంపెనీ యాజమాన్యం పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం నాడు ఓ ప్రకటనలో మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో నకిలీ సీడ్ పత్తి విత్తనాల వల్ల నష్టపోయిన రైతులకు ఎకరాకు లక్ష రూపాయలు నష్ట పరిహారం ఇచ్చి కావేరి - బెడర్ - నాన్ బిటి పత్తి విత్తనాల కంపెనీ యాజమాన్యం పై మరియు కంపెనీ యాజమాన్యానికి వత్తాసు పలుకుతున్న నంద్యాల లో ఓ బడా రాజకీయ నాయకుడుపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి. ఎస్ బాబా ఫక్రుద్దీన్. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయకార్మికసంఘం. జిల్లా అధ్యక్షుడు ఏ సుబ్బరాయుడు. సిపిఐ గోస్పాడు మండల కార్యదర్శి హరిబాబు. పాణ్యం మండలం నాయకుడుబాలకృష్ణ డిమాండ్ చేశారు.నంద్యాల జిల్లాలోని పాణ్యం మండలం భూపనపాడు కొణిజేడు. గోస్పాడు మండలం ఒంటలగల నంద్యాల మండలం విత్తనాల పుసులూరు గ్రామాలలో నకిలీ సీడ్ పత్తి విత్తనాల వల్ల నష్టపోయిన రైతుల పొలాలను సిపిఐ ప్రతినిధి బృందం పరిశీలించడం జరిగిందన్నారు .నంద్యాల పార్లమెంటు పరిధిలో కావేరి బిటి రకం నకిలీ పత్తి విత్తనాలు వందలాది ఎకరాల్లో రైతులు ఎకరాకు 70,000 ఖర్చుపెట్టి వేసిన పంట చేతికి రాక తీవ్రంగా నష్టపోయిన రైతులు ఆత్మహత్యలు చేసుకుంటామని ప్రభుత్వ వ్యవసాయ అధికారులకు. ప్రజాప్రతినిధులకు తెలియజేసిన ఏ ఒక్కరూ వారి రైతులకు అండ గా నిలచక పోవడం విచారకరము

బాధాకరమని అన్నారు. జిల్లాలో నకిలీ విత్తనాల వల్ల నష్టపోతున్న రైతులకు వ్యవసాయ అధికారులు జాగ్రత్తలు చెప్పకుండా నిమ్మకు నీరు ఎత్తినట్లు ఉండటం ఏమి పట్టించుకోకపోవడం వల్ల ఇలాంటి సంఘటన జరగడం దురదృష్టకరమని వెంటనే ప్రభుత్వ అధికారులు నష్టపోయిన రైతులకు ఎకరాకు లక్ష రూపాయలు నష్టపరిహారం ఇస్తూ స్వీడ్స్ కంపెనీలపై క్రిమినల్ కేసు నమోదు చేయకపోతే నంద్యాల పార్లమెంటు సభ్యుడు పోచ బ్రహ్మానంద రెడ్డి ఇంటి ముట్టడించి రైతులకు అండగా నిలుస్తామని పై నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఆయా మండలాల సీడ్ కంపెనీ వల్ల నష్టపోయిన రైతులు పాల్గొన్నారు.

## టిడ్కో ఇళ్లు అమ్ముకుంటున్నారు

విశాఖపట్నం టీడీపీ హయం లో పట్టణ ప్రాంతంలో 70 వేలు పట్టాలు ఇచ్చాం. వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత పట్టాలను ప్రక్కన పెట్టారు. రిజిస్ట్రేషన్ , ఇల్లు నిర్మాణాలకు అనుమతి ఇవ్వలేదని టీడీపీ నేత పల్లా శ్రీనివాసరావు అన్నారు. మా ఎమ్మెల్యేలు ఈ విషయం పై అధికారులకు అనేక సార్లు వినతిపత్రలు ఇచ్చారు. ఇచ్చిన పట్టాలకు తక్షణమే రిజిస్ట్రేషన్ హక్కు కల్పించాలని అన్నారు. ఎమ్మెల్యే వెలగపూడి రామక్రిష్ణ బాబు మాట్లాడుతూ విశాఖ లో టిడ్కో ఇల్లు నిర్మాణం నత్తనడకన సాగుతుంది. 24,192 టిడ్కో ఇల్లు విశాఖ లో సాంక్షన్ చేశారు. మూడున్నర సంవత్సరాలుగా విశాఖ లో వైసీపీ ప్రభుత్వం కేవలం 2692 ఇల్లు పూర్తి చేసారు. టిడ్కో లబ్ధిదారులకు బ్యాంక్ లికేజ్ బాధ్యత ప్రభుత్వానిదే. భూకబ్జాలు , తిట్లు పురాణాలు తప్ప పేదవారికి వైసీపీ ప్రభుత్వం ఎం చేసింది. గతం లో విశాఖ తూర్పు నియోజకవర్గం లో 3 వేలు టిడ్కో ఇల్లు మంజూరు చేశారు..ఇప్పుడు 120 ఇల్లు చూపిస్తున్నారు. మిగిలిన ఇల్లు ఎం చేశారు. టిడ్కో ఇల్లు ను అమ్మకుంటున్నారు. వైసీపీ ప్రభుత్వం పేదవారి భూముల లాక్కొని వారికే పంచుతున్నారు. పేదవారికి న్యాయం చేసింది టీడీపీ పార్టీ అని అన్నారు.

## కార్తీకమాసం ప్రత్యేక బస్సులు

అమలాపురం బుధవారం నుంచి కార్తీకమాసం కావడంతో అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసారు. ఏపీ ఎస్ ఆర్టీసీ ప్రాంతీయ మేనేజర్ నాగేశ్వర రావు మాట్లాడుతూ కోనసీమలోని పంచారరామల దర్శనాలకు, పిక్నిక్ లకు, ,మన్యసీమ యాత్రలకు ,శబరిమలకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశామని వెల్లడించారు. భక్తులకు ఆన్లైన్ బుక్కింగ్ సౌకర్యం కల్పించారు. పంచారమలుగా ప్రసిద్ధ గాంచిన అమరావతి, పాలకొల్లు, భీమవరం, ద్రాక్షారమం, సామర్లకోట సోమవారం ఒకేరోజు దర్శించుకునేల ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసాం. అయ్యప్ప స్వాములకోసం ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసామని అన్నారు.ఐదు వేల రూపాయలకే కాణిపాకం, శ్రీపురం, పళని, అరుణాచలం, ఏరుమేలి, శబరిమలై, మదురై, కంచి, తిరుపతి, విజయవాడ దర్శనాలు యాత్ర ప్రత్యేక ప్యాకేజిలతో సూపర్ లగ్జరి బస్సులు ఏర్పాటు చేసామని అయన అన్నారు.

## రాజగోపాల్ రెడ్డి అనుచరులను టార్గెట్ చేసిన అధికార పార్టీ

మునుగోడు మునుగోడు నియోజకవర్గంలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అనుచరులను అధికార పార్టీ...పోలీసుల ద్వారా భయభ్రాంతులకు గురి చేస్తున్నదని బీజేపీ నేతలు ఆరోపించారు. చండూరు పట్టణంలో మున్సిపల్ వైస్ చైర్మన్ భర్త తోటి వెంకటేష్ యాదవ్,, గాంధీజీ విద్యా సంస్థల చైర్మన్ కోడి శ్రీనివాస్, ఎంపిటిసి పల్ల వెంకన్న ఇండ్ల దగ్గర రాత్రి 11 గంటలకు పోలీస్ లు హల్ చల్ చేసారు. చుట్టుప్రక్కల వాళ్ళు చూసి సమాచారం ఇవ్వడంతో బీజేపీ కార్యకర్తలు ఆ ప్రాంతాలకి చేరుకున్నారు. స్థానికులు అడిగే ప్రశ్నలకు మఫ్టీ లో ఉన్న పోలీసులు పొంతన లేని సమాధానం ఇవ్వండంతో ఉద్రిక్తత కొనసాగింది. రాజగోపాల్ రెడ్డి అనుచరులను కిడ్నాప్ చేయడానికి పోలీసు యంత్రాంగం పన్నాగం పన్నిందని పార్టీ నేతలు అంటున్నారు. తద్వారా రాజగోపాల్ రెడ్డికి పనిచేసే వ్యక్తులే లేకుండా చేయాలనేది అధికార పార్టీ కుట్ర పన్నిందని అంటున్నారు. మా ప్రాణాలకు ఏదైనా హాని జరిగితే అది అధికార పార్టీ కుట్రే అని రాజగోపాల్ రెడ్డి అనుచరులు అన్నారు. గాంధీజీ విద్యా సంస్థల చైర్మన్ కోడి శ్రీనివాస్ , దోటి వెంకటేష్ యాదవ్, పల్ల వెంకన్న లను పార్టీ మారతావా మారవా అంటూ అధికార పార్టీ వారం రోజులుగా ఒత్తిడి తెస్తుంది. మాట వినకపోవడంతో పోలీసులను రంగంలోకి దింపిందని వారు ఆరోపించారు.

## మహిళ పై కత్తులతో దాడి

నెల్లూరు ఉమ్మడి నెల్లూరు జిల్లా లోని దొరవారి సత్రం మండలం మినమలమూడి గ్రామం అటవీ ప్రాంతం లో ఓ మహిళల పై గుర్తు తెలియని వ్యక్తులు కత్తులతో దాడి చేసి ఆమె మెడలోని బంగారం దొంగిలించుకు పోయినట్లు పోలీసులకు సమాచారం అందింది. బాధితురాలు తమిళనాడు లోని రెడ్ హిల్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. ఆంధ్ర సరిహద్దు లోని తమిళనాడు కు చెందిన ఆరంబాకం కు చెందిన రహిమత్ నిషా వివాహిత మహిళ ను అటవీ ప్రాంతానికి గుర్తు తెలియని వ్యక్తులు తరలించారు. తరువాత ఆమెను కత్తులతో దారుణంగా దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన సంఘటన మంగళవారం రాత్రి జరిగింది. రహిమత్ నిషా సూళ్లూరుపేట లోని ఓ ప్రవేట్ ఆసుపత్రిలో షుగర్ చెక్ అప్ కోసం వచ్చింది. అక్కడ ఎవరో ఇచ్చిన డ్రింక్ తాగడం తో స్పృహ కొల్పినట్లు అక్కడనుండి ఆమెను గుర్తు తెలియని వ్యక్తులు మినమలమూడి అటవీ ప్రాంతానికి తరలించారుర. కత్తులతో పొడిచి ఆమె మరణించిందని మెడలోని బంగారం లాక్కొని వదిలి వెళ్లి పోయారు. తీవ్ర గాయాలతో బాధితురాలు గాయాలతో ప్రక్కనే ఉన్న ఎస్టీ కాలనీ లోకి వెళ్లడం తో అక్కడి వారు ఆమెను ఆసుపత్రికి తరలించారు. ,దొరవారిసత్రం పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. దాడి చేసిన వారి ఆనవాళ్ల కోసం గాలిస్తున్నారు.

### ప్రభుత్వ స్థలాలను కబ్జా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

అన్నమయ్య :ప్రభుత్వ స్థలాలను దౌర్జన్యం గా కబ్జా చేస్తున్న రాయచోటి సి పి ఐ నియోజకవర్గ కార్యదర్శి శిద్ధిగాళ్ళ శ్రీనివాసులు పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని రాయచోటి మహిళా కార్యకర్త మేకల సుజాత అన్నారు. ఆమె విలేకర్లతో మాట్లాడుతూ పట్టణ పరిధిలోని గున్ని కుంట్ల రోడ్ మార్గంలో బిజిలి గుట్ట దగ్గర సర్వే నెంబర్ 853/2 లో దుర్గమ్మ గుడి దగ్గర దాదాపు 10 సెంట్లు భూమి ని కబ్జా చేశారన్నారు. అతని తో పాటు సి పి ఐ పార్టీకి చెందిన బత్తల రమణ కోటేశ్వరర్ లు కలసి కనీసం దుర్గమ్మ గుడి ని కూడా లెక్క చేయలేదన్నారు. వీరు చేస్తున్న దౌర్జన్యాలు కబ్జా లు పై ప్రశ్నించి నందుకు నన్ను చంపుతా మంటూ మేము సి పి ఐ పార్టీ నాయకులం అంటూ మహిళా అని చూడ కుండా అసభ్యంగా ప్రవర్తించారని అన్నారు. నాలుగు రోజులు క్రితం ఈ విషయం పై అర్బన్ పోలీసులకు ఫిర్యాదు చేశామని చెప్పారు. గత 25 వతేదీ రాత్రి 6 గంటల సమయంలో పోలీసు స్టేషన్ వద్ద నా దగ్గర కి వచ్చి నీ దిక్కు న్న చోట చెప్పుకో అని దుర్భాషలాడారన్నారు. రాయచోటి తాహిశీల్దార్ కు రెండు దపాలుగా 2 లక్షల రూపాయలు డబ్బులు ఇచ్చి డిపారాలు తెచ్చుకున్నామన్నారు. వీరు నిత్యం ఇలాంటి అక్రమ కార్యక్రమాలు చేస్తూ ఉంటారని అన్నారు. ఈ విషయం పై జిల్లా కలెక్టర్ వారు పోలీసు అధికారులు స్పందించి నాకు రక్షణ కల్పించాలని కోరారు. వీరి నుండి నాకు ప్రాణహాని ఉందని తెలిపారు. సి పి ఐ పార్టీ అంటే ప్రజల్లో నమ్మకం ఉందని తెలిపారు. కానీ సి పి ఐ పార్టీ ని అడ్డు పెట్టుకొని వీరు ఇష్టారా జ్యంగా ప్రవర్తిస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.

## అక్టోబర్ 30 తిరుపతిలో జరుగు రాయలసీమ బహుజన రాజ్యాధికార బహిరంగ సభను జయప్రదం చేయండి

### --బి ఎస్పీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇన్చార్జి ఆరకంటి నాగరాజు



ఏమ్మిగనురు పరిధిలోని ఏనుగుబాల స్థానిక గ్రామ బస్టాండ్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో బి ఎస్ పి పార్టీ ఎమ్మిగనూరు అసెంబ్లీ అధ్యక్షులు ఆరకంటి నాగరాజు మాట్లాడుతూ బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బక్క పరంజ్యోతి ఆధ్వర్యంలో తిరుపతిలో జరుగు రాయలసీమ బహుజన రాజ్యాధికార సభకు ముఖ్య అతిథులుగా జాతీయ కోఆర్డినేటర్ ఆకాశానంద్.రాజ్యసభ సభ్యులు రాంజీ గౌతమ్, ఏపీ రాష్ట్ర కోఆర్డినేటర్స్ ఆర్ జె మల్లికలు, ఎం బాలయ్య, లక్కే రాజారావు, గడ్డం సంపద రావు, చిత్ర సేన, ఉపాధ్యక్షులు బందెల గౌతమ్,రాష్ట్ర కార్యదర్శి మంచాల లక్ష్మీనారాయణ విచ్చేయుచున్నారు ఈ బహిరంగ సభను ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల ప్రజలు కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో బిఎస్పి పార్టీ ఎమ్మిగనూరు మండల అధ్యక్షులు ఆరకంటి యాకోబు, బివిఎఫ్ కన్వీనర్ పి చంద్రశేఖర్ , ఏ ఏబు, యేసు పుత్ర ఆనందు ఇమ్మానియేల్, హంసలెం , ఏసు రాజ్ కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అన్న క్యాంటిన్లు తీసివేయడం బాధాకరం.... టి.జి భరత్

కర్నూలు :పేదల ప్రభుత్వం అంటూనే పేదలకు ఉపయోగపడే అన్న క్యాంటిన్లు కొనసాగించకపోవడం బాధాకరమని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి టి.జి భరత్ అన్నారు. బుధవారం నగరంలోని 4వ వార్డు కుమ్మరిగేరి నాలుగు రస్తాల వద్ద ఒక్క రోజు అన్న క్యాంటిన్ కార్యక్రమంలో టి.జి భరత్ పాల్గొన్నారు. ముందుగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి అన్న క్యాంటిన్ ప్రారంభించారు. అనంతరం స్థానిక ప్రజలకు ఉచితంగా భోజనం పెట్టారు. ఈ సందర్భంగా టి.జి భరత్ మాట్లాడుతూ తక్కువ ధరకే అన్నం పెట్టే అన్న క్యాంటిన్లు లేకపోవడం వల్ల ప్రజలు నష్టపోతున్నారన్నారు. తాము ఏర్పాటుచేస్తున్న అన్న క్యాంటిన్లకు ప్రజల నుండి మంచి స్పందన లభిస్తోందన్నారు. నగరంలోని ప్రతి వార్డులో ఒక్క రోజు ఈ అన్న క్యాంటిన్ ఏర్పాటుచేస్తున్నట్లు ఆయన చెప్పారు. ప్రభుత్వం ఇప్పటికైనా రాష్ట్రంలో మళ్లీ అన్న క్యాంటిన్లు ప్రారంభించాలని కోరుతున్నట్లు భరత్ తెలిపారు.

## పోలీసు (ఓపెన్ హౌస్) ఆయుధాల ప్రదర్శన కార్యక్రమం ప్రారంభించిన.... కర్నూలు ఎఆర్ అడిషనల్ ఎస్పీ శ్రీ జి. నాగబాబు,

### కర్నూలు పట్టణ డిఎస్పీ శ్రీ కెవి మహేష్..







కర్నూలు జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసులు నిత్యం వినియోగించే ఆయుధాల ప్రదర్శన పై అవగాహన.పోలీసు అమర వీరుల వారోత్సవాలలో భాగంగా ప్రతీ ఏటా అమరవీరుల పోలీసులను స్మరించుకుంటూ నిర్వహించే ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో కర్నూలు ఎఆర్ అడిషనల్ ఎస్పీ జి. నాగబాబు, కర్నూలు పట్టణ డిఎస్పీ కెవి మహేష్ గారులు ప్రారంభించారు. జిల్లా పోలీసు కార్యాలయంలోని పరేడ్ మైదానంలో జిల్లా పోలీసులు వినియోగించే ఆయుధాలు, పరికరాలు, సాధనాలను ఓపెన్ హౌస్ కార్యక్రంలో భాగంగా ప్రదర్శనలో ఉంచారు. పోలీసు అమరవీరుల వారోత్సవాలలో భాగంగా ఈ కార్యక్రమం ఈ రోజు, రేపు(గురువారం) ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పోలీసు అధికారులు తెలిపారు. పోలీసు వ్యవస్థ పనితీరు గురించి , పోలీసులు తమ దైనందిన విధుల్లో వినియోగించే వివిధ రకాల ఆయుధాలు, పరికరాలు, సాధనాల గురించి కళాశాల, పాఠశాల విద్యార్దిని, విద్యార్దులు తెలుసుకోవాలన్నారు. విచ్చేసిన విద్యార్థులకు ఆయుధాల గురించి ఎఆర్ డిఎస్పీ ఇలియాజ్ భాషా గారు, పోలీసు సిబ్బంది అవగాహన చేశారు.ఎలాంటి సందర్భంలో ఎలాంటి ఆయుధాన్ని వినియోగిస్తారు, వాటి పని తీరు గురించి అవగాహన కల్పించారు.ప్రదర్శనలో ఉంచిన ఆయుధాలు.....22 రైఫిల్, 410 మస్కెట్ , 303 రైఫిల్ , 303 జి.ఎఫ్ రైఫిల్, .303 ఉఈ రైఫిల్ విత్ ఆ.అజఖ, .303 ఒఓఉ విత్ మ్యాగజైన్, 7.62ఓఓ బార్, 7.62ఓఓ ాఒఖీ, 5.56 ఇన్సాస్ రైఫిల్ , ఎకె ? 47 రైఫిల్, 9ఓఓ కార్బైన్, 9ఓఓ గ్లాక్ పిస్టల్, 9ఓఓ పిస్టల్, .380 రివాల్వర్, 12 బోర్ పంప్ యాక్షన్ గన్, 51ఓఓ మోర్టార్, యు.బి.జి.ఎల్, .303 ఖీఎఙ తుపాకీ, 1.5" ఫెడరల్ గ్యాస్ గన్, ఎ.ఒ పిస్టల్, టియర్ స్మోక్ షెల్స్, టియర్ స్మోక్ గ్రెనేడ్, ప్లాస్టిక్ పిల్లెట్ , కెన్ లాఠీ, ఫైబర్ లాఠీ, స్టోన్ గార్డ్ , బాడీ ప్రొటెక్టర్, బాడీ ప్రొటెక్టర్ , హెల్మెట్, ః.ఖ జాకెట్, గ్రౌండ్ షీట్లు, బాడీవోన్ కెమరాలు, డ్రోన్ కెమేరాలు, బాంబు డిస్పోజల్ టీం , విహెచ్ ఎఫ్ సెట్ మ్యాన్ ప్యాక్స్, బాంబ్ బ్లాంకెట్, వెహికల్ ఇన్ స్పెక్షన్ మిర్రర్ , ఎక్స్ టెన్సన్ మిర్రర్, ఎక్స్ ప్లోజివ్ డిటెక్టర్, రాకర్, డ్రాగన్ లైట్, డోర్ ఫ్రేమ్ మెటల్ డిటెక్టర్, ఫింగర్ ప్రింట్ పరికరాలు, డాగ్ స్క్వాడ్ బృందాలు తదితర ఆయుధాలను ప్రదర్శనలో ఉంచారు.ఈ కార్యక్రమంలో కర్నూలు టు టౌన్ సిఐ శ్రీనివాసులు, ఆర్ ఐలు శివారెడ్డి, రమణ, సురేంద్రారెడ్డి, ఆర్ ఎస్సైలు, ఎఆర్, కమ్యూనికేషన్, ఫింగర్ ప్రింట్ పోలీసుసిబ్బంది, నారాయణ, శ్రీ లక్ష్మి పాఠశాలల విద్యార్దులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు వరం వై.ఎస్.ఆర్ బీమా



కోసిగ్ అక్టోబర్ 26:- నిరుపేదలకు వైయస్సార్ బీమా ఒక వరమని కోసిగి సచివాలయం -2 వెల్ఫేర్ అసిస్టెంట్ రజిత, వైస్సార్సీపీ యువ నాయకులు ఎస్.రాజేష్ అన్నారు. బుధవారం కోసిగి మేజర్ పంచాయితీ సర్పంచి ఎస్.అయ్యమ్మ ఆదేశాల మేరకు స్థానిక నాల్గవ వార్డులోని కమ్మరి రామచంద్ర (49) అనే వ్యక్తి ఈనెల 22వ తేది న మృతి చెందాడు. ఆయన కొద్దిగా కాలంగా అనారోగ్యం తో భాధ పడుతు కోలుకో లేక మృతి చెందాడు. రాష్ట్ర ముఖ్య మంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టమాకంగా ప్రవేశ పెట్టిన వైస్సార్ భీమా పథకం కింద కుటుంబంలో ఇంటి యజమాని మృతి చెందిన ఆ కుటుంబానికి ఆసరాగా వైయస్సార్ బీమా కింద తక్షణ సాయంగా కింద పదివేల రూపాయలను మృతుడి భార్య కమ్మరి లక్ష్మి కు అందజేశారు.సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలకు వైయస్సార్ బీమా వరం వంటిదని,మిగిలిన మొత్తం 90 వేల రూపాయలు మృతుడు భార్య లక్ష్మి కు బ్యాంక్ అకౌంట్ లో జమ అవుతుందని తెలిపారు.మంత్రాలయం ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డికి మండల ఇన్చార్జి మురళీమోహన్ రెడ్డికి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ వాలంటర్లు పాల్గొన్నారు...

## రాతన పరిసర పొలాలలో ఈ క్రాప్ పంట నమోదును పరిశీలిస్తున్న రెవెన్యూ అధికారులు....



తుగ్గలి....తుగ్గలి మండల పరిధిలోని రాతన గ్రామంలోని స్థానిక పరిసర ప్రాంతాలలో ఉండే పంట పొలాలకు గత నెలలో నమోదు చేసుకున్నటువంటి పంట నమోదు ఈ క్రాప్ ను రాతన గ్రామ విఆర్వో సి నాగేంద్ర ఆధ్వర్యంలో తుగ్గలి మండలం రెవెన్యూ తహశీల్దార్ ఎస్ రవి మరియు మండల అగ్రికల్చర్ అధికారి రెవెన్యూ ఇన్స్పెక్టర్ సుధాకర్ రెడ్డి పరిశీలించారు.అనంతరం వారిరువురు మాట్లాడుతూ మండలంలోని ఉన్నటువంటి గ్రామ ప్రజలు వారు పొలంలో వేసినటువంటి పంట నమోదును తప్ప కుండా ఈ క్రాప్ చేయించుకుని ఉండాలని ప్రభుత్వం నుంచే వచ్చే పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు...

## వడ్డే ఆంజనేయులు, కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయని అందజేసిన, వడ్డే వెంకట్!!

అక్టోబర్ 26:- కొత్తచెరువు!పుట్టపర్తి నియోజవర్గం కొత్తచెరువు మండలానికి చెందిన వడ్డే ముత్తన్న ఆంజనేయులు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మూడు రోజుల క్రితం మరణించారు ఈ విషయం తెలుసుకున్న టిడిపి ఉత్తర సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ వడ్డే వెంకట్ బుదువారం కొత్తచెరువు మండల కేంద్రంలోని వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ అదేర్య పడవద్దని కష్టసుఖాల్లో అండగా ఉంటానని కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు.. అనంతరం కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దన్న, మల్లె భాస్కర్ , పణి కుమార్, రాజు మహేంద్ర వెంకటేష్. వడ్డెర సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు



# జిన్నాలో ఢీ లాంటికామెడీ ఉంది



మంచు విష్ణు హీరోగా ఈషాన్ సూర్య దర్శకత్వంలో తెరకెక్కిన 'జిన్నా' మూవీ ఈ రోజు తెలుగు, హిందీ, మలయాళ భాషల్లో విడుదలయ్యింది. ఈ సందర్భంగా విష్ణు చెప్పిన విశేషాలు. షోలు వేసి ప్రివ్యూ చూపించాం. అందరూ విపరీతంగా ఎంజాయ్ చేశారు. ఢీ సినిమా చేసేటప్పుడు ప్రతిక్షణం నవ్వుతూనే ఉన్నాం. జనాలకీ నచ్చేసింది. ఇది ఆ రేంజ్‌లో హిట్టవుతుందో లేదో అనేది తెలీదు కానీ ఇంటర్వెల్ చూసి షాకవుతారు. 'ఢీ'లో ఇంటర్వెల్‌కి సర్‌ప్రైజ్ ఉండదు. అదే ఈ రెండు సినిమాలకీ తేడా. హీరో నేనే అయినా చమ్మక్ చంద్ర, వెన్నెల కిషోర్ పాత్రలు నాకు ఎక్కువ నచ్చాయి. సెకెండాఫ్ కడుపుబ్బ నవ్వించేస్తాం. నాకు యాక్షన్ కామెడీ జానర్ కలిసి వచ్చింది. మధ్యలో కొన్ని ట్రై చేసి తప్పు చేశాను. దాన్ని దిద్దుకునే ప్రయ త్నమే ఈ సినిమా. నా పాత్ర పేరు జి.నాగేశ్వరరావు. జీనా అని పిలిస్తే బాగుండదు. అందుకే జిన్నా అని పెట్టాం. అప్పు చేసి టెంట్ హౌస్ పెట్టుకుంటాడు. కానీ ఏ పెళ్లికి టెంట్ వేసినా ఆ పెళ్లి ఆగిపోద్ది. మరి అప్పు ఎలా తీర్చుతాడనేది కాన్సెప్ట్. టైటిల్ విషయంలో కాంట్రవర్సీ అవుతుందని కొందరు అన్నారు. కానీ ఉద్దేశం మంచి దయినప్పుడు ఎలాంటి పరిస్థితి ఎదురైనా ఎదుర్కొందామని ఫిక్స్ చేశాం. మూల కథ జి.నాగేశ్వరరెడ్డి గారిదే. కానీ కోన వెంకట్ పూర్తిస్థాయిలో రెడీ చేశారు. సన్నీ లియోన్ డేట్స్ లాక్ చేసుకుని నా దగ్గరికి వచ్చారు. సన్నీ తెలుగులో అంత పాపులర్ కాదు కదా అనుకున్నా. కథ బాగుంది చేయమన్నారు నాన్న. సన్నీ అయితే బాగుంటుందని మీడియా ఫ్రెండ్ ఒకరు కూడా అనడంతో ఆమె ఈ ప్రాజెక్ట్‌లోకి వచ్చారు. నా పిల్లలు ఓ పాట పాడారు. సరిగ్గా పాడకపోతే నెగెటివ్ టాక్ వస్తుందని అందరూ హెచ్చరించారు. కానీ వారిద్దరూ ట్రెయిన్డ్ సింగర్స్. బాగా పాడారు. 'ఢీ' సీక్వెల్ జనవరి లేదా ఫిబ్రవరిలో స్టార్టవుతుంది. మంచి కథ ఎక్కడున్నా మనవాళ్లకి చెప్పాలనే ఉద్దేశంతో చాలా సినిమాల రీమేక్ రైట్స్ కొన్నాను. వేరే హీరోలతోనూ ఆ సినిమాలు తీస్తాను. నవంబర్ చివర్లో ఈ చిత్రాల గురించి ప్రకటిస్తాను.'ఆండ్రాయిడ్ కుంజప్పన్' రైట్స్ నాన్న కోసం తీసుకున్నాను. కథలోని ఆత్మను మాత్రమే తీసుకుంటాం. తెలుగు నేటివిటీకి తగ్గట్టుగా మార్చేస్తాం. నా చేతిలో ఇంకో క్రేజీ ప్రాజెక్ట్ ఉంది. పూర్తిగా డిఫరెంట్ జానర్. కానీ అందులోనూ కామెడీ ఉంటుంది. కన్‌ఫర్మ్ అవగానే అనౌన్స్ చేస్తాను.'

# సంక్రాంతి బరిలో దిగనున్న బాలయ్య



'అఖండ' చిత్రంతో నందమూరి అభిమానుల్లో ఫుల్ జోష్ నింపాడు బాలకృష్ణ. గతేడాది విడుదలైన ఈ చిత్రం బాలకృష్ణ కెరీర్‌లోనే బిగ్గెస్ట్ బ్లాక్ బాస్టర్‌గా నిలిచింది. అంతేకాకుండా ఈ చిత్రంతో వంద కోట్ల క్లబ్‌లో అడుగుపెట్టాడు. ప్రస్తుతం అదే జోష్‌తో బాలకృష్ణ తన తదుపరి సినిమా షూటింగ్‌ను వేగంగా పూర్తి చేస్తున్నాడు. ప్రస్తుతం ఈయన హీరోగా గోపిచంద్ మలినేని దర్శకత్వంలో పొలిటికల్ టచ్ ఉన్న మాస్ యాక్షన్ సినిమాను చేస్తున్నాడు. 'క్రాక్' వంటి బ్లాక్ బస్టర్ తర్వాత గోపిచంద్ మలినేని.. బాలకృష్ణతో సినిమా చేయనుండటంతో ప్రేక్షకులలో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇక ఇప్పటికే రిలీజైన పోస్టర్‌లు, గ్లింప్స్ సినిమాపై విపరీతమైన అంచనాలు క్రియేట్ చేశాయి. కాగా ఈ సినిమాకు సంబంధించిన ఓ వార్త నెట్టింట వైరల్‌గా మారింది. ఈ చిత్రాన్ని మైత్రీ సంస్థ నిర్మిస్తున్న విషయం తెలిసిందే. అదే విధంగా 'మెగా154'ను కూడా మైత్రీ సంస్థ నిర్మిస్తుంది. కాగా మెగా 154 పోస్ట్ ప్రొడక్షన్‌కు కాస్త ఎక్కువ టైం పడుతుందట. దాంతో చిరు సినిమా సంక్రాంతికి వచ్చే చాన్స్ తక్కువగా ఉందట. ఈ క్రమంలో మైత్రీ సంస్థ బాలయ్య సినిమాను సంక్రాంతికి రిలీజ్ చేసే ప్లాన్ చేస్తుందట. ఇటీవలే షూటింగ్ పూర్తి చేసుకుని ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులను జరుపుకుంటుంది. అయితే ఇందులో నిజమెంతుందో తెలియాలంటే మాత్రం మేకర్స్ నుండి అధికారిక ప్రకటన వచ్చే వరకు వేచి చూడాల్సిందే. అవుట్ అండ్ అవుట్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో బాలయ్య డ్యూయల్ రోల్‌లో నటించనున్నట్లు టాక్. మైత్రీ సంస్థ నిర్మిస్తున్న ఈ చిత్రంలో శృతిహాసన్ హీరోయిన్‌గా నటిస్తుంది. కన్నడ యాక్టర్ దునియా విజయ్ ప్రతినాయకుడి పాత్రలో నటిస్తున్నాడు. ఈ చిత్రాన్ని సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

# 'ఊర్వసివో రాక్షసివో' నుంచి నేడు మెలోడి సాంగ్ విడుదల




టాలీవుడ్ యంగ్ హీరో అల్లు శిరీష్ మూడేళ్ళు గ్యాప్ తీసుకుని 'ఊర్వసివో రాక్షసివో' సినిమాతో ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమయ్యాడు. రాకేశ్ శశి దర్శకత్వం వహించిన ఈ చిత్రం గతేడాదే షూటింగ్ పూర్తి చేసుకుంది. కానీ పలు కారణాల వల్ల విడుదల వాయిదా పడుతూ వచ్చింది. మొదట్లో ఈ చిత్రానికి 'ప్రేమ కాదంట' అనే టైటిల్‌ను ప్రకటించారు. ఇక ఇటీవలే టైటిల్ పేరునూ మారుస్తూ కొత్త పోస్టర్‌ను రిలీజ్ చేశారు. రోమ్-కామ్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిన ఈ చిత్రం నవంబర్ 4న రిలీజ్ కానుంది. ఈ క్రమంలో చిత్రబృందం వరుస అప్‌డేట్‌లను ప్రకటిస్తూ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతున్నారు. తాజాగా మేకర్స్ మరో అప్‌డేట్ ప్రకటించారు.ఈ చిత్రంలోని 'కలిసుంటే' అంటూ సాగే రొమాంటిక్ మెలోడీ సాంగ్‌ను శనివారం సాయంత్రం 4గంటలకు రిలీజ్ చేయనున్నట్లు ప్రకటించారు. అచ్చు రాజమణి స్వర పరిచిన ఈ పాటను కేకే రచించగా.. ఆర్మాన్ మాలిక్ ఆలపించాడు. ఇది వరకే రిలీజైన మాయరే, దీంతానా సాంగ్‌లకు విశేష స్పందన వచ్చింది. ఈ చిత్రాన్ని జీఏ-2 పిక్చర్స్, శ్రీ తిరుమల ప్రొడక్షన్స్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. శిరీష్‌కు జోడీగా అను ఇమ్మాన్యుయెల్ హీరోయిన్‌గా నటించింది.

# టీ20 వరల్డ్‌కప్‌లో పెను సంచలనం.. ఇంగ్లండ్‌కు 'షాకిచ్చిన పసికూన'.. ఏద్దైతేనేమి!




టీ20 వరల్డ్‌కప్-2022లో పెను సంచలనం నమోదైంది. సూపర్-12 గ్రూప్-1లో భాగంగా ఇంగ్లండ్‌తో ఇవాళ (అక్టోబర్ 26) జరిగిన మ్యాచ్‌లో పసికూన ఐర్లాండ్ పటిష్టమైన ఇంగ్లండ్‌కు షాకిచ్చింది.వరుణుడు ఆటంకం కలిగించడంతో డక్‌వర్త్ లూయిస్ పద్దతిలో ఐర్లాండ్ 5 పరుగుల తేడాతో హాట్ ఫేవరెట్ జట్టును ఓడించింది.ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన ఐర్లాండ్.. మార్క్ వుడ్ (3/34), లివింగ్‌స్టోన్ (3/17), సామ్ కర్రన్ (2/31), స్టోక్స్ (1/8) చెలరేగడంతో 19.2 ఓవర్లలో 157 పరుగులకు చాపచుట్టేసింది. కెప్టెన్ బల్బిర్నీ (47 బంతుల్లో 62; 5 ఫోర్లు, 2 సిక్సర్లు) అర్ధసెంచరీతో రాణించాడు.అనంతరం 158 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన ఇంగ్లండ్‌కు ఆదిలోనే వరుస షాక్‌లు తగిలాయి. ఓపెనర్ జోస్ బట్లర్ డకౌట్ కాగా.. మరో ఓపెనర్ అలెక్స్ హేల్స్ 7 పరుగులు చేసి వెనుదిరిగాడు. ఆతర్వాత వచ్చిన మలాన్ కాసేపు ఓపిగ్గా ఆడినప్పటికీ 35 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద ఔటయ్యాడు. స్టోక్స్ (6), హ్యారీ బ్రూక్ (18) కూడా తక్కువ పరుగులకే పెవిలియన్‌కు చేరడంతో ఇంగ్లండ్ 86 పరుగులకే సగం వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది.వీరి తర్వాత వచ్చిన మొయిన్ అలీ (12 బంతుల్లో 24 నాటౌట్; 3 ఫోర్లు, సిక్స్), లివింగ్‌స్టోన్ (1 నాటౌట్) ఇంగ్లండ్‌కు గట్టెక్కించే ప్రయత్నం చేస్తుండగా ఒక్కసారిగా భారీ వర్షం మొదలైంది. ఈ దశలో ఇంగ్లండ్ స్కోర్ 105/5గా ఉంది. వరుణుడు ఎంతకీ శాంతించకపోవడంతో అంపైర్లు డక్‌వర్త్ లూయిస్ పద్దతిలో ఐర్లాండ్‌ను విజేతగా ప్రకటించారు. ఐర్లాండ్ బౌలర్లలో జాషువా లిటిల్ 2, బ్యారీ మెక్ కార్తీ, ఫియాన్ హ్యాండ్, జార్జ్ డాక్రెల్ తలో వికెట్ పడగొట్టారు.

## టీ20లకు కోహ్లి గుడ్ బై చెప్పాలి.. ఎందుకంటే! నీ చచ్చు సలహాలు ఆపు! కింగ్ ఉంటే మీ 'ఆట'లు సాగవనా?

టీ20 ప్రపంచకప్-2022 సూపర్-12లో భాగంగా పాకిస్తాన్‌తో మ్యాచ్‌లో చిరస్మరణీయ ఇన్నింగ్స్ ఆడిన విరాట్ కోహ్లిపై ప్రశంసల వర్షం కురుస్తూనే ఉంది.నిలకడలేమి ఫామ్‌తో విమర్శల పాలైన ఈ రన్‌మెషీన్ ఆసియా కప్-2022 టీ20 టోర్నీలో శతకంతో తిరిగి పూర్వవైభవం సాధించాడు. దీంతో ఎన్నో అంచనాల నడుమ పాక్‌తో మ్యాచ్‌లో ఒత్తిడిని అధిగమించి విలువైన ఇన్నింగ్స్ ఆడి తానేంటో మరోసారి నిరూపించుకున్నాడు.'టీ20లకు కోహ్లి పనికిరాడు.. రిటైర్ అయితే మంచిదంటూ' ఉచిత సలహాలు ఇచ్చిన వాళ్లకు బ్యాట్‌తోనే సమాధానమిచ్చాడు.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH.**
**PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**